నేటి దినపత్రిక
# సూర్య
ఉత్తరాంధ్ర
www.suryaa.com
గురువారం 4-7-2024 పేజీలు 6
విశాఖ - అనకాపల్లి - అల్లూరి - మన్యం
విజయనగరం శ్రీకాకుళం



## విశాఖ కలెక్టర్‌గా హరేందిర ప్రసాద్ బాధ్యతల స్వీకరణ

### సతీసమేతంగా సింహాద్రినాధుని దర్శనం



**విశాఖపట్నం, జూలై 3, మేజర్‌న్యూస్:** విశాఖ కలెక్టర్‌గా హరేందిర ప్రసాద్ ఎంఎన్ బుధవారం బాధ్యతలు స్వీకరించారు. ఈ సందర్భంగా కలెక్టరేట్‌లోని తన చాంబర్‌లో పలువురు విభాగాధిపతులు, సిబ్బంది కొత్త కలెక్టర్‌కు సాదర స్వాగతం పలికారు. అంతకుముందు హరేందిర ప్రసాద్ దంపతులు సింహాద్రప్పన్న దర్శనం చేసుకున్నారు. ఆలయ అధికారులు ఆయనకు ఘనంగా స్వాగతం పలికారు. కప్పస్తంభాన్ని ఆలింగనం చేసుకుని, తీర్థ ప్రసాదాలు స్వీకరించారు. ఈ సందర్భంగా ఆయన్ను కొంతమంది ప్రజా ప్రతినిధులు, నగర ప్రముఖులు మర్యాద పూర్వకంగా కలుసుకున్నారు. పుష్పగుచ్ఛాలిచ్చి అభినందించారు.

**స్వస్థలం తమిళనాడు**

తమిళనాడుకు చెందిన కలెక్టర్

మిగతా 2లో



# 'గిరి ప్రదక్షిణ'పై సీపీ సమీక్ష

### 20నుంచి రెండ్రోజుల పాటు పండగ

**విశాఖపట్నం, జూలై 3, మేజర్‌న్యూస్:** ఈ నెల 20, 21వ తేదీల్లో నిర్వహించనున్న గిరి ప్రదక్షిణ సందర్భంగా విశాఖ పోలీస్ కమిషనర్ డాక్టర్ శంఖబ్రత బాగ్జీ బుధవారం వివిధ విభాగాధిపతులతో సమీక్ష నిర్వహించారు. సీపీ కాన్ఫరెన్స్ హాల్‌లో నిర్వహించిన ఈ సమావేశంలో గతంలో గిరి ప్రదక్షిణ సందర్భంగా ఏర్పాటు చేసిన బందోబస్తు ఏర్పాట్లను వీడియోల ద్వారా పరిశీలించారు. భక్తులతో పాటు నగర ప్రజలకు ఎలాంటి అసౌకర్యం కలగకుండా, ట్రాఫిక్ స్తంభించిపోకుండా తీసుకోవాల్సిన ముందస్తు చర్యలపై సీపీ చర్చించి ఆదేశాలు జారీ చేశారు.

**సముద్ర స్నానాలపై అప్రమత్తం**

గిరి ప్రదక్షిణలో భాగంగా సముద్ర స్నానాలు చేసే భక్తుల్ని ఎప్పటికప్పుడు అప్రమత్తం చేసేలా సీపీ బగ్జీ ఆదేశాలు జారీ చేశారు. మహిళలు, పిల్లలు, వృద్ధుల కోసం తగిన ఏర్పాట్లు చేయాలని ఆదేశించారు. గిరి ప్రదక్షిణ ముగించుకుని దర్శనానికి వెళ్ళే భక్తులకు క్యూలైన్లు వద్ద ఎలాంటి ఇబ్బందులూ లేకుండా ఎక్కడిక్కడ బారికేడ్ల ఏర్పాటుతో పాటు గిరి ప్రదక్షిణ ప్రశాంతంగా ముగిసేలా సీపీ ఆదేశాలు జారీ చేశారు. గిరి ప్రదక్షిణ మార్గాల్ని విద్యుదీకరణ చేయాలని, డ్రోన్, బాడీ వార్న్ కెమెరాలతో నిరంతరం పర్యవేక్షించేలా ఏర్పాట్లు చేయాలని ఆదేశించారు. సమావేశంలో జేసీపీ కె.ఫకీరప్ప, డీసీపీ-1 బి.లక్ష్మీనారాయణ, ట్రాఫిక్ ఉన్నతాధికారులు, సంబంధిత ఏసీపీలు, సీఐలు పాల్గొన్నారు.



## అటల్ ఇన్నోవేషన్ మిషన్ ద్వారా విద్యార్థుల్లో శాస్త్రీయ దృక్పథం పెంపొందాలి

### జాయింట్ కలెక్టర్ కె.కార్తీక్

**విజయనగరం బ్యూరో, జూలై 3, మేజర్‌న్యూస్:** అటల్ ఇన్నోవేషన్ మిషన్‌ను పూర్తిస్థాయిలో, మరింత సమర్ధవంతంగా వినియోగించుకోవడం ద్వారా విద్యార్థుల్లో దాగిఉన్న సృజనాత్మకతను వెలికితీయాలని, శాస్త్రీయ దృక్పథాన్ని పెంపొందించాలని జాయింట్ కలెక్టర్ కె.కార్తీక్ కోరారు. జిల్లా స్థాయి ఏటిఎల్ సమీక్షా సమావేశం కలెక్టరేట్ సమావేశమందిరంలో బుధవారం జరిగింది. జిల్లా విద్యాశాఖాధికారి ఎన్.ప్రేమ్‌కుమార్ మాట్లాడుతూ అటల్ ఇన్నోవేషన్ మిషన్ గురించి వివరించారు. విద్యార్థులకు నూతన అభ్యాస విధానాలకోసం 2016లో కేంద్ర ప్రభుత్వం ఈ కార్యక్రమాన్ని ప్రారంభించిందని తెలిపారు. 6వ తరగతి నుంచి 12వ తరగతి వరకు ఈ కార్యక్రమాన్ని అమలు చేస్తున్నట్లు తెలిపారు. దీనికోసం జిల్లాలో 42 పాఠశాలలను ఎంపిక చేశామని, వీటిలో 36 ప్రభుత్వ, 6 ప్రయివేటు పాఠశాలలు ఉన్నాయని తెలిపారు. ఎంపిక చేసిన పాఠశాలల్లో అటల్ టింకరింగ్ ల్యాబ్‌లను ఏర్పాటు చేయడం జరిగిందని తెలిపారు. హబ్ అటల్‌గా ఎంపికైన ధర్మవరం పాఠశాల ల్యాబ్ ఇన్‌ఛార్జి రమేష్ మాట్లాడుతూ కార్యక్రమం అమలును పవర్‌పాయింట్ ద్వారా వివరించారు. నాలుగు ఏళ్లలో 65 ప్రాజెక్టులను చేశామని, వాటిలో 5 ప్రాజెక్టులు జాతీయ బహుమతులు గెలుచుకున్నాయని, ఒకదానికి పేటెంట్ దక్కిందని

మిగతా 2లో



## 89, 92 వార్డులలో జీవీఎంసీ కమిషనర్, పశ్చిమ నియోజకవర్గం శాసనసభ్యులు పర్యటన



**విశాఖపట్నం, జూలై 3, మేజర్‌న్యూస్:** మహా విశాఖపట్నం నగరపాలక సంస్థ 8వ జోన్ 89 , 92 వార్డుల పరిధిలోని కొత్తపాలెం లోని ఎర్ర చెరువు, గోపాలపట్నం ప్రాథమిక ఉన్నత పాఠశాల తదితర ప్రాంతాలలో జివిఎంసి కమీషనర్ సిఎం.సాయికాంత్ వర్మ, విశాఖ పశ్చిమ నియోజకవర్గం శాసనసభ్యులు పి.జి.వి.ఆర్ నాయుడు (గణబాబు), జివిఎంసి అధికారులతో కలిసి పర్యటించారు. ముందుగా కమిషనర్, విశాఖ పశ్చిమ నియోజకవర్గం శాసనసభ్యులు గోపాలపట్నం ప్రాథమిక ఉన్నత పాఠశాలలో మహాత్మా గాంధీ విగ్రహానికి పూలమాల అర్పించారు. ఈ సందర్భంగా పశ్చిమ నియోజకవర్గం శాసనసభ్యులు గోపాల్ పట్నం హై స్కూలు స్వర్ణోత్సవాలు జరుపుకున్న పురాతనమైన స్కూల్ అని ఇక్కడ నుండి ఎంతోమంది క్రీడాకారులు జాతీయస్థాయిలో పలు క్రీడల్లో రాణించారని తెలిపారు. ఈ స్కూల్లో ఉన్న క్రీడా మైదానంలో లైటింగ్ తో కూడిన వాకింగ్ ట్రాక్, స్కేటింగ్ రింక్, 100 మీటర్ల క్రీడా మైదానం, మొదలైనవి అభివృద్ధి చేయాలని శాసనసభ్యులు కమిషనర్ ను కోరగా కమిషనర్ స్పందిస్తూ పరిశీలిస్తామన్నారు. అనంతరం 89వ వార్డు లో గల కొత్తపాలెం ఎర్ర చెరువును వారు సందర్శించారు. ఈ సందర్భంగా శాసనసభ్యులు ఎర్ర చెరువులో పూడికలు తొలగించి చెరువును అభివృద్ధి చేయాలని తెలుపగా కమిషనర్ పరిశీలించి చర్యలు చేపడతామని శాసనసభ్యులకు హామీ ఇచ్చారు. ఈ పర్యటనలో జివిఎంసి అదనపు కమిషనర్ డాక్టర్ వి.సన్యాసిరావు, పట్టణ ప్రణాళిక అధికారి ఇ.సురేష్ కుమార్, ప్రధాన వైద్యాధికారి డాక్టర్ నరేష్ కుమార్,

మిగతా 2లో

## ప్రభుత్వ ఆసుపత్రులలో అభివృద్ధి కమిటీల జాడేదీ?

### సమావేశాలు లేక ఆసుపత్రుల్లో వసతుల లోపం

**నరసన్నపేట, జూలై 3, మేజర్‌న్యూస్:** రాష్ట్రంలో కొన్ని ప్రభుత్వాసుపత్రులల్లో మౌలిక వసతుల కల్పనే లక్ష్యంగా ఏర్పాటైన ఆసుపత్రి అభివృద్ధి కమిటీల ఊసే లేదు.జిల్లా ఆసుపత్రులకు జడ్పీ చైర్మన్లు,పీ.హె.చ్సీలకు ఎంపీపీలు ఛైర్మన్లుగా వ్యవహరించే అభివృద్ధి కమిటీల్లో స్థానికంగా స్వచ్ఛంద సంస్థల ప్రతినిధులు సభ్యులుగా ఉంటారు.చాలా రోజుల నుండి ప్రభుత్వ ఆసుపత్రులలో అభివృద్ధి కమిటీలు లేక ఆస్పత్రుల నిర్వహణ అస్తవ్యస్తంగా మారింది.ప్రతి మూడు నెలలకు ఒకసారి జరగాల్సిన కమిటీల సమావేశాలు నిర్వహించడం లేదు.మరోవైపు ఆస్పత్రులకు అరకొరగా నిధులు వస్తుండటంతో అభివృద్ధి పనులు చేయలేని పరిస్థితి నెలకొంది.ప్రభుత్వ ఆసుపత్రులకు ప్రభుత్వం నుంచి సరిపడా నిధులు మంజూరు కావడం లేదు.దీంతో సమస్యలు పరిష్కారానికి నోచుకోవడం లేదు.ఒకవైపు నిధుల కొరతతో..ప్రజాప్రతినిధులు పట్టించుకోకుండా..అభివృద్ధి కమిటీల ఏర్పాటు చేయకపోవడం వల్ల ఆసుపత్రుల్లో సరిపడా మందులు అందుబాటులో లేక రోగులు అవస్థలు పడుతున్నారు.తాగునీటి వసతి కూడా సరిగ్గా లేదు.పలు చోట్ల ఫ్యాన్లు,ట్యూబ్ లైట్ లు పని చేయడం లేదు.ప్రధాన వార్డుల్లో పరిసరాలు అపరిశుభ్రంగా కనిపిస్తూ..ఆస్పత్రుల అభివృద్ధి కుంటుపడుతుంది. ఈ అభివృద్ధి కమిటీలు ఏర్పాటు చేస్తే సమావేశాలకు, ఆసుపత్రులకు ఎమ్మెల్యేలు, జిల్లాసుపత్రులకు కలెక్టర్, జడ్పీ ఛైర్మన్లు అధ్యక్షత వహిస్తారు లకు ఏటా రెండు పర్యాయాలు కలిపి గరిష్టంగా రూ.1.70 లక్షల వరకు నిధులు మంజూరవుతాయి.అభివృద్ధి కమిటీ ఆమోదం మేరకు ఈ నిధులు వసతుల కల్పనకు వినియోగించాల్సి ఉంటుంది. ఇప్పటికైనా..రాష్ట్ర,జిల్లా స్థాయి అధికారులు,స్థానిక ప్రజాప్రతినిధులు స్పందించి ప్రభుత్వ ఆసుపత్రులలో అభివృద్ధి కమిటీలను ఏర్పాటు చేయాలని విజ్ఞప్తి.




## పౌరాణిక పద్య నాటకం నిలవాలి





4లో

## కోస్టల్ రైడర్స్ అద్భుత విజయం




**విశాఖపట్నం, జూలై 3, మేజర్‌న్యూస్:** వైజాగ్ వేదికగా ఆంధ్ర ప్రీమియర్ లీగ్ ఏపీఎల్ సీజన్ - 3 లో భాగంగా బుధవారం మధ్యాహ్నం పీఎం పాలెంలోని డా. వైఎస్సార్ ఏసీఏ - వీడీసీఏ అంతర్జాతీయ క్రికెట్ స్టేడియం వేదికగా కోస్టల్ రైడర్స్, బెజవాడ టైగర్స్ జట్లు తలపడ్డాయి. 8 పరుగుల ఆధిక్యంతో కోస్టల్ రైడర్స్ అద్భుత విజయం సాధించింది. ఈ మ్యాచ్లో తొలత టాస్ గెలిచిన బెజవాడ టైగర్స్ బౌలింగ్ ఎంచుకొని బరిలోకి దిగింది. బ్యాటింగ్ బరిలోకి దిగిన కోస్టల్ రైడర్స్ నిర్ణీత 20 ఓవర్లలో 6 వికెట్లు నష్టపోయి 170 పరుగులు చేశారు. ఓపెనర్ బ్యాట్స్మెన్లు కెప్టెన్ షేక్ రషీద్ 47 బంతుల్లో 5ఫోర్లు, 3 సిక్సులతో 67 పరుగులు చేసి అద్భుతమైన బ్యాటింగ్ చేశాడు. అలాగే అభిషేక్ రెడ్డి 22 బంతుల్లో 3ఫోర్లు, 2సిక్సులతో 35 పరుగులు చేయగా చివరిలో దిగిన కార్తీక్ రామన్ 9 బంతుల్లో 19 పరుగులు చేసి మొత్తంగా 170 పరుగులు భారీ స్కోరును బెజవాడ టైగర్స్ ముందు నిలిపారు.

అనంతరం బ్యాటింగ్ బరిలోకి దిగిన బెజవాడ టైగర్స్ గడిచిన 20 ఓవర్లలో 9 వికెట్ల నష్టానికి 162 పరుగులు చేసి 8 పరుగులు తేడాతో ఓటమి చెందారు. ఓపెనర్ బ్యాట్స్మెన్లు ధృవకుమార్‌రెడ్డి, కెప్టెన్ రిక్కీ భుయ్, పైలా అవినాష్ లు అధిక పరుగులు చేసినప్పటికీ వికెట్లు కోల్పోవడంతో అతి చేరువలో ఓటమి చెందారు.

గేమ్ చేంజింగ్ అఫ్ ది మ్యాచ్ : స్టీఫెన్ (కోస్టల్ రైడర్స్)
సూపర్ స్ట్రైకర్ అఫ్ ది మ్యాచ్: ఎం అభిషేక్ రెడ్డి (కోస్టల్ రైడర్స్)
ప్లేయర్ ఆఫ్ ది మ్యాచ్ : ఎస్.కె. రషీద్ (కెప్టెన్, కోస్టల్ రైడర్స్)
ఆరంజ్ క్యాప్: ఎస్.కె.రషీద్.

### గంజాయి అక్రమ రవాణా అరికట్టేందుకు

## పటిష్ఠ చర్యలు చేపట్టాలి

### జిల్లా ఎస్పీ కె.వి.మురళీ కృష్ణ




**అనకాపల్లి, జూలై 3, మేజర్‌న్యూస్:** గంజాయి అక్రమ రవాణా ఇతర డ్రగ్స్ నివారణకు 100 రోజుల ప్రత్యేక కార్యచరణలో భాగంగా బుధవారం జిల్లా పోలీస్ కార్యాలయంలో గంజాయి కేసులను సమీక్షించి దర్యాప్తు అధికారులకు జిల్లా ఎస్పీ కె.వి.మురళీకృష్ణ పలు సూచనలు చేశారు. ఈ సందర్భంగా ఆంధ్ర ఒడిషా బోర్డర్, ఏజెన్సీ ప్రాంతం నుండి రాష్ట్రంలోని వివిధ జిల్లాలు, ఇతర రాష్ట్రాలకు గంజాయి అక్రమ రవాణా చేస్తూ పట్టుబడిన కేసులను సమీక్షించి దర్యాప్తు అధికారులకు దిశా నిర్దేశం చేశారు. దర్యాప్తు అధికారులు గంజాయి కేసులను

మిగతా 2లో

## విశాఖ, దువ్వాడ స్టేషన్‌లను తనిఖీ చేసిన జీఎం ఫంక్వాల్

### జ్ఞానాపురం వైపు రైల్వే స్టేషన్ అభివృద్ధి పనుల పరిశీలన



**విశాఖపట్నం, జూలై 3, మేజర్‌న్యూస్:** విశాఖ, దువ్వాడ రైల్వే స్టేషన్లలో జరుగుతున్న అభివృద్ధి పనులను త్వరితగతిన పూర్తి చేయాలని తూర్పు కోస్తా రైల్వే జీఎం పరమేశ్వర్ ఫంక్వాల్ ఆదేశించారు. వాల్తేరు డివిజన్ పర్యటనలో భాగంగా బుధవారం విశాఖ, దువ్వాడ రైల్వే స్టేషన్లలో డీఆర్‌ఎం సౌరభ్ ప్రసాద్, ప్రిన్సిపల్ చీఫ్ మెకానికల్ ఇంజనీర్ బి మోయిత్రా, పలు విభాగాల సీనియర్ అధికారులతో కలిసి ఆయన తనిఖీలు చేశారు. ముందుగా విశాఖపట్నం రైల్వే స్టేషన్‌లో తనిఖీ ప్రారంభమైంది, అక్కడ ప్రస్తుతం ఉన్న సౌకర్యాలు, కొనసాగుతున్న అభివృద్ధి ప్రాజెక్టులను విశ్లేషించారు. ఈ పర్యటనలో భాగంగా రైల్వే అధికారులతో కార్యాచరణ సామర్థ్యాలు, ప్రయాణీకుల సేవలపై అభిప్రాయాన్ని సేకరించారు. ప్రధానంగా జ్ఞానాపురం వైపు స్టేషన్ పునరాభివృద్ధి కార్యక్రమాల పురోగతిని సమీక్షించారు. ప్రాజెక్టు అమలు వ్యూహాలపై గతిశక్తి అధికారులతో చర్చించారు. మార్షలింగ్ యార్డ్‌లు మరియు కోచింగ్ యార్డ్‌లు వంటి క్లిష్టమైన ప్రాంతాలను కూడా ఒక వివరణాత్మక తనిఖీని నిర్వహించారు. జరుగుతున్న పనుల కార్యాచరణ మెరుగుదల, ఆయా ప్రాంతం కోసం భవిష్యత్తు అభివృద్ధి ప్రణాళికలను నొక్కి చెప్పారు. అనంతరం విశాఖపట్నం, వడ్లపూడిలోని వ్యాగన్ వర్క్‌షాప్‌ను సందర్శించారు. అక్కడ నిర్వహణ కార్యకలాపాలు, మౌలిక సదుపాయాలు, కొనసాగుతున్న అభివృద్ధి

మిగతా 2లో

## కలక్టరేట్‌లో అల్లూరి జయంతి వేడుకలు

### విజయనగరం జిల్లా కలెక్టర్ డా.బి.ఆర్.అంబేద్కర్



**విజయనగరం బ్యూరో, జూలై 3, మేజర్‌న్యూస్:** జూలై 4 వ తేదీన అల్లూరి సీతారామ రాజు జయంతి సందర్భంగా కలెక్టరేట్ ఆడిటోరియంలో ఉదయం 9.30 గంటలకు జయంతి వేడుకలను నిర్వహిస్తున్నట్లు జిల్లా కలెక్టర్ డా.బి.ఆర్. అంబేద్కర్ తెలిపారు. జిల్లా అధికారులు, కలెక్టరేట్ ప్రాంగణంలో

మిగతా 2లో

**విలేకరులు కావలెను**

బడుగు, బలహీన వర్గాల ఐక్యతాగళాన్ని 'కలం'తో వినిపిస్తూ..
సంచలన దినపత్రికగా వెలుగొందుతున్న
నేటి దినపత్రిక సూర్య లో పనిచేసేందుకు విలేకరులు కావలెను.
ఉమ్మడి విశాఖపట్నం జిల్లాలో ఖాళీగా వున్న ప్రాంతాలు మండలాల్లో
పనిచేసేందుకు ఆసక్తి కలిగిన అభ్యర్థులు కావలెను.

**ఖాళీగా వున్న ప్రాంతాలు, మండలాలు ఇవే..**

సీతమ్మధార, ఎంవిపి కాలనీ, రైల్వే న్యూకాలనీ, వన్‌టౌన్, జ్ఞానాపురం, అక్కిరెడ్డిపాలెం, ములగాడ, స్టీల్ ప్లాంట్, గోపాలపట్నం, పెందుర్తి, సబ్బవరం, అచ్యుతాపురం, నక్కపల్లి, గొలుగొండ, నాతవరం, కొయ్యూరు, చింతపల్లి

ఆసక్తి కలిగిన అభ్యర్థులు సంప్రదించాల్సిన నెంబర్లు:
7207720737, 9618128969, 9848238376

సూర్య
డోర్ నెం. 50-109-4, ఈనాడు పాత కార్యాలయం గేటు ఎదుట రోడ్డు
సీతమ్మధార, విశాఖపట్నం- 530013

సూర్య www.suryaa.com
విశాఖపట్నం గురువారం 4 జూలై 2024

## విశాఖ కలెక్టర్‌గా హరేంధిర ప్రసాద్ బాధ్యతల స్వీకరణ

(మొదటి పేజీ తరువాయి)

ప్రసాద్‌తో పాటు ఏపీలో పలువుర్ని బదిలీ చేస్తూ ప్రభుత్వం మంగళవారం ఉత్తర్వులు జారీ చేసిన విషయం తెలిసిందే. మొన్నటి వరకు ఇక్కడ పని చేసిన డాక్టర్ ఎ.మల్లికార్జునను ప్రభుత్వం జీఏడీకి అటాచ్ చేసి ఆయన స్థానంలో ఇక్కడే జేసీగా ఉన్న మయూర్ అశోక్‌కు అదనపు బాధ్యలప్పగించింది. ఇదిలా ఉంటే హరేంధిర ప్రసాద్ మొన్నటి వరకు ఎన్నికల కమిషన్ తరఫున అదనపు చీఫ్ ఎలక్టోరల్ ఆఫీసర్‌గా విధులు నిర్వహించారు. ఆరోగ్య శ్రీ సీఈవోగా, జేసీగా పలు చోట్ల పని చేశారు. కాపు కార్పొరేషన్ ఎండీగా, కేఆర్‌పురం సబ్ కలెక్టర్ సహా పలు హోదాల్లో, పలు చోట్ల పని చేసిన అనుభవం చేసింది. తిరుచిరాపల్లిలోని భారతీదశన్ ఇన్స్టిట్యూట్ ఆఫ్ మేనేజ్‌మెంట్ సంస్థలో ఆయన ఎంబీఏ చదివారు. అమృత విశ్వ విద్యాపీఠంలో బీఈ పూర్తి చేశారు.

## విద్యార్థుల్లో శాస్త్రీయ దృక్పథం పెంపొందాలి

(మొదటి పేజీ తరువాయి)

తెలిపారు. వివిధ పాఠశాలల ప్రతినిధులు మాట్లాడుతూ మిషన్ అమలు చేస్తున్న విధానాన్ని, సమస్యలను తెలిపారు. జెసి కార్తీక్ మాట్లాడుతూ విద్యార్థుల్లో శాస్త్రీయ పరిజ్ఞానాన్ని, పరిశోధనాత్మక దృక్పథాన్ని, సృజనాత్మకతను పెంపొందించేందుకు అటల్ ఇన్నోవేషన్ మిషన్ దోహదపడుతుందని అన్నారు. ఈ అవకాశాన్ని వినియోగించుకొని అటల్ ల్యాబ్స్‌ను పూర్తిస్థాయిలో విద్యార్థులకు అందుబాటులోకి తేవాలన్నారు. ఇప్పటికే ఏర్పాటు చేసిన ల్యాబ్‌లను తనిఖీ చేయాలని సూచించారు. ప్రతీ మంగళవారం జరిగే ఆన్‌లైన్ క్లాసులను కూడా పూర్తిస్థాయిలో వినియోగించుకోవాలని కోరారు. ఇంజనీరింగ్, మెడికల్, ఫార్మా కళాశాలల ప్రొఫెసర్లతో, విద్యార్థులకు గెస్ట్ లెక్చర్లు ఇప్పించాలని సూచించారు. అదేవిధంగా విద్యార్థులకు శిక్షణతోపాటు, పోటీపడేవిధంగా తీర్చిదిద్దాలని, ఎక్కడ సాంకేతిక పోటీలు జరిగినా వారిని పాల్గొనేటట్లు చేయాలని చెప్పారు. అలాగే విద్యార్థులకు పాఠాలు మరింత సులువుగా అర్థం అయ్యేందుకు వీలుగా తెలుగులో తర్జుమా చేసేందుకు సైన్స్ అసిస్టెంట్లు కృషి చేయాలని జెసి సూచించారు. ఈ సమీక్షా సమావేశంలో డిప్యూటీ ఎడ్యుకేషన్ ఆఫీసర్లు కె.వెంకటరమణ, మోహనరావు, జిల్లా సైన్సు కో-ఆర్డినేటర్ ఎం.కృష్ణారావు, హెడ్‌మాష్టర్లు, మోడల్ స్కూల్ ప్రిన్సిపాళ్లు, సైన్స్ ల్యాబ్ ఇన్‌చార్జిలు, విద్యాశాఖ సిబ్బంది పాల్గొన్నారు.

## పశ్చిమ నియోజకవర్గం శాసనసభ్యులు పర్యటన

(మొదటి పేజీ తరువాయి)

జోనల్ కమిషనర్ హేమావతి, పర్యవేక్షక ఇంజనీర్లు కేవీఎన్ రవి, రామ్ మోహనరావు, కార్యనిర్వాహక ఇంజనీర్లు రత్నాకర్, ఏడుకొండలు, ఏ.డి.హెచ్. సురేష్ ఏసీపీ రఘునాథరావు తదితరులు పాల్గొన్నారు.

### గంజాయి అక్రమ రవాణా అరికట్టేందుకు

## పటిష్ఠ చర్యలు చేపట్టాలి

(మొదటి పేజీ తరువాయి)

ప్రత్యేక శ్రద్ధ వహించి నేరాభియోగ పత్రాలను సంబంధిత కోర్టులో నమోదు చేయాలని, కేసులలో పురోగతిపై పి.పితో అనుసంధానంతో సదరు కేసులలో శిక్షలు పడేలా పటిష్ట చర్యలు చేపట్టాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో అనకాపల్లి సబ్ డివిజన్ డీఎస్పీ ఎస్. అప్పలరాజు, పరవాడ సబ్ డివిజన్ డీఎస్పీ కె.వి. సత్యనారాయణ, నర్సీపట్నం సబ్ డివిజన్ డీఎస్పీ జి.ఆర్.ఆర్.మోహన్, ఇన్స్పెక్టర్లు లక్ష్మణ్ మూర్తి, గణేష్, కుమారస్వామి ఇతర అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.

## విశాఖ, దువ్వాడ స్టేషన్‌లను తనిఖీ చేసిన జీఎం ఫంక్వాల్

(మొదటి పేజీ తరువాయి)

కార్యక్రమాలను అంచనా వేశారు. చీఫ్ ప్రాజెక్ట్ మేనేజర్ ఎస్కే సేనాపతి వర్క్‌షాప్ యొక్క కార్యాచరణ సామర్థ్యాలపై వివరణాత్మక బ్రీఫింగ్‌ను అందించారు. రాబోయే నిర్వహణ వ్యూహాలు, మౌలిక సదుపాయాల నవీకరణలను వివరించారు. దువ్వాడ రైల్వేస్టేషన్‌లో తనిఖీలు కొనసాగాయి. అక్కడ జనరల్ మేనేజర్ వెయిటింగ్ హాళ్లు, రైల్వే కార్యాలయాలు, ఫుట్ ఓవర్ బ్రిడ్జిలు, వాటర్ అవుట్‌లెట్‌లతో పాటు వివిధ సౌకర్యాలను పరిశీలించారు. దువ్వాడ రైల్ వినియోగదారుల సంఘం సభ్యులతో వారి సమస్యలను పరిష్కరించడానికి, ప్రయాణీకుల అనుభవాలు, సేవా అంచనాలపై అంతర దృష్టిని పొందేందుకు ఆయన వారితో సంభాషించారు. జీఎం పరమేశ్వర్ ఫంక్వాల్ పర్యటన కొనసాగుతున్న అభివృద్ధి కార్యకలాపాల పురోగతిని అంచనా వేయడం, ఇప్పటికే ఉన్న సౌకర్యాలను మూల్యాంకనం చేయడం, రైల్వే అధికారులు, వాటాదారులతో సంభాషణలను ప్రోత్సహించడం, మౌలిక సదుపాయాల అభివృద్ధి వ్యాపార విస్తరణ ప్రణాళికలను లక్ష్యంగా చేసుకున్నారు.

## కలక్టరేట్‌లో అల్లూరి జయంతి వేడుకలు

(మొదటి పేజీ తరువాయి)

నున్న కార్యాల యాల అధికారులు సిబ్బంది ఈ వేడుకలకు హాజరు కావాలని ఆదేశించారు. అదేవిధంగా అన్ని జిల్లా , డివిజినల్, మండల, గ్రామ స్థాయి కార్యాలయాల్లోనూ అల్లూరి జయంతి వేడుకలను నిర్వహించాలని సర్క్యులర్ జారీ చేసారు.

## అమ్మ వారి గుడి వార్షికోత్సవంలో పాల్గొన్న సర్పంచ్ వసుంధర



**బొబ్బిలి, జూలై 3, మేజర్‌న్యూస్:** మండలం లోని ముత్తావలస గ్రామంలో బుధవారం జరిగిన లిశ్రీశ్రీశ్రీ దేశమ్మ తల్లిలి 3వ వార్షికోత్సవం సందర్భంగా గ్రామ లిసర్పంచ్ శ్రీమతి పిల్లా వసూధర భాస్కర్‌లి దంపతులు పాల్గొని అమ్మ వారికి ఘనంగా పూజలు నిర్వహించారు. అనంతరం గ్రామంలో మహా అన్నదాన కార్యక్రమాన్ని ఏర్పాటు చేసి, అమ్మవారి వార్షికోత్సవ కార్యక్రమాన్ని గ్రామ పెద్దలు, గ్రామ కమిటీ తో కలిసి ఒక పండుగల నిర్వహించారు. ఈ సందర్భంగా సర్పంచ్ మాట్లాడుతూ ఈ సంవత్సరం వర్షాలు బాగ పడి గ్రామంలో రైతులు అందరూ పాడి పంటలతో సుభిక్షంగా ఉండాలని, గ్రామంలో ఉన్న ప్రతి ఒక్కరూ ఆయుర-ఆరోగ్యాలతో ఉండాలని ఆ దేశమ్మ తల్లి కృపా కటాక్షలు గ్రామంపై కోరుతున్నానని తెలియచేశారు. ఈ కార్యక్రమానికి గ్రామంలో ఉన్న మహిళలు, పెద్దలు, యువత పెద్ద ఎత్తున పాల్గొని ఈ కార్యక్రమాన్ని విజయవంతం చేశారు.

## శివ్వాం దళితుల భూసమస్య పరిష్కరించకపోతే ఆందోళన ఉధృతం

### మాజీ ఎంపీ, సీపీఎం నాయకులు పి మధు డిమాండ్

**గరుగుబిల్లి, జూలై 3, మేజర్‌న్యూస్:** మండల పరిధిలోని శివ్వాం గ్రామ దళితుల భూసమస్య అ నేక సంవత్స రాలుగా పరిష్కరించకుండా రెవెన్యూ యంత్రాంగం సాగ దీస్తున్నారని మాజీ ఎంపీ సీపీఎం నాయకులు పి మధు అన్నారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ 1970లో రెవెన్యూ యంత్రాంగం శివ్వాం గ్రామ దళితులకు 22 ఎకరాలు 80 సెంట్ల భూమిని ప్రభుత్వం మంజూరు చేసి డి పట్టాలను ఇవ్వడం జరిగిందన్నారు. ఆభూమిని అప్పటినుండి దళితులు సాగు చేసుకుని జీవనం సాగిస్తు న్నారని , అయితే ఆభూమిపై పెత్తందారులు కన్ను పడి తరచూ దళితులపై దాడులకు పాల్పడుతూ దురాక్రమణలకు పాల్పడుతున్నారని విమర్శిం చారు. దళితుల సాగు చేసుకుంటున్న భూమిపై తప్పుడు సర్వే నెంబర్లతో కోర్టు లో ఇంజక్షన్ ఆర్డర్ తెచ్చి, రెవిన్యూ , పోలీస్ యంత్రాంగం ద్వారా దళితులను ఆభూమి నుంచి అన్యాయంగా తొలగిం చారని పేర్కొన్నారు. దళితులు పట్టాదారు పాస్ పుస్తకాలు, వన్ బి , అడంగల్ కలిగి ఉన్నారని ,ఇంతటి న్యాయ మైన హక్కు కలిగిన దళితులు పట్ల అగ్రవర్ణాల వారు దురా గతాలకు పాల్పడుతున్న ప్పటికీ ఎలాంటి చర్యలు తీసుకోవడం లేదన్నారు. అనంతరం నాయకులు పి మధు ,దడాల సుబ్బారావు ఆధ్వర్యంలో దళితులుకు చెందిన భూములను పరిశీలించారు. ఇప్పటికైనా న్యాయమైన దళితులు భూసమస్య పరిష్కారం చేయాలని లేని యెడల దళితుల పక్షాన సిపిఎం, వ్యవసాయ కార్మిక సంఘం ఇతర ప్రజా సంఘాలు ఉద్య మిస్తాయని తెలిపారు. దళితులపై దాడులు చేస్తే ప్రతిదాడులు కూడా సిద్ధ మయ్యే పరిస్థితిని రెవెన్యూ, పోలీసు యంత్రాంగం తేవద్దని హెచ్చరించారు. వ్యవసాయ కార్మిక సంఘం రాష్ట్ర అధ్య క్షులు దండాల సుబ్బారావు మాట్లాడుతూ న్యాయమైన దళితుల సమస్యను రెవిన్యూ



యంత్రాంగం పెత్తందారులకు కొమ్ముకాస్తూ పరిష్కారం చేయకుండా నీరుగార్చడం దుర్మార్గమైన చర్యఅని , దీనిని ఎట్టి పరిస్థితులలోనూ సహిం చేది లేదని హెచ్చరించారు . సిపిఎం నాయకులు ఎం కృష్ణమూర్తి మాట్లాడుతూ ఇంతటి న్యాయమైన భూసమస్య పరిష్కారం చేయడం లోనే ప్రభుత్వ యంత్రాంగం విఫల మైతే సామాన్య పేదలకు ఏం న్యాయం చేస్తారని, తక్షణమే రెవెన్యూ అధికారులు శివ్వాం దళితుల భూసమస్య పరిష్కారం చేసి దళితుల భూమి దళితులకు అప్పగించాలని లేనియెడల ఈసమస్యను జిల్లా వ్యాప్త సమస్యగా పరిగణించి జిల్లా వ్యాప్త ఉద్యమాన్ని చేపడతామని హెచ్చరించారు. వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా కార్యదర్శి కొల్లి గంగునాయుడు అధ్యక్షతన శివ్వాం గ్రామంలో జరిగిన సభలో సిపిఎం జిల్లా కార్యదర్శి రెడ్డి వేణు, నాయకులు వై మన్మథరావు , ఎం తిరుపతి రావు, బి వి రమణ, కొల్లి సాంబమూర్తి, మండంగి శ్రీను వాసరావు, గ్రామ దళిత పెద్దలు తదితరులు పాల్గొన్నారు.

## అంతర్జాతీయ రోటరీ పూర్వ అధ్యక్షులు కు బొబ్బిలి వీణ బహుకరణ



**బొబ్బిలి, జూలై 3, మేజర్‌న్యూస్:** అంతర్జాతీయ రోటరీ సంస్థకు ఇంటర్నేషనల్ ప్రెసిడెంట్ గా (2022- 23 రోటరీ సంవత్సరం నకు) ప్రపంచ వ్యాప్తంగా రోటరీ ద్వారా ఉన్నతమైన సేవలను అందించినరొటేరియన్ శేఖర్ మెహతా కు బొబ్బిలి రోటరీ క్లబ్ ప్రతినిధులు బొబ్బిలి వీణ ను బహుకరించారు. బుధవారం విజయనగరం ఎస్ కన్వెన్షన్ నందు 2024-25 రోటరీ సంవత్సరానికి గాను నూతన డిస్ట్రిక్ట్ గవర్నర్ గా పదవీ బాధ్యతలు చేపట్టిన డాక్టర్ వెంకటేశ్వర రావు పదవి స్వీకార కార్యక్రమానికి ముఖ్య అధిగా రోటరీ ఇంటర్నేషనల్ పూర్వ అధ్యక్షులు శేఖర్ మెహతా హాజరయ్యారు. ఈ కార్యక్రమానికి బొబ్బిలి నుండి హాజరైన రోటరీ డిస్ట్రిక్ట్ చైర్ జె సి రాజు,క్లబ్ ప్రెసిడెంట్ శ్రీనివాసన్, కార్యదర్శి ప్రవీణ్ కుమార్, ఎన్విరాన్మెంట్ చైర్ గె%శీ%బలి శ్రీనివాస రావు చంద్ర కిషోర్ లు శేఖర్ మెహతాను కలిసి సాలువాలతో సత్కరించి బొబ్బిలి వీణ ను బహుకరించారు. బొబ్బిలి వీణ ప్రాముఖ్యతను, క్లబ్ చేస్తున్న సేవా కార్యక్రమాలను జె సి రాజు ఆయనకు వివరించారు. రోటరీ సభ్యులు కలిసి కట్టుగా సమాజానికి ఉన్నత సేవలు అందించాలని ఆయన సూచించారు. అనంతరం నూతన గవర్నర్ డాక్టర్ వెంకటేశ్వర రావు కి శుభాకాంక్షలు తెలియచేసి ఆయనను సత్కరించారు. కార్యక్రమంలో శ్రీహరి, రామ కృష్ణ, చుక్క శ్రీ దేవి, కృష్ణ మోహన్ లు పాల్గొన్నారు.

## సీ పీ ఎస్ రద్దుకు సహకరించాలని ఎంపీపీ జెడ్పీటీసీలకు మెమొరాండం

**వంగర, జూలై 3, మేజర్‌న్యూస్:** యూటీఫ్ రాష్ట్ర కమిటీ సీపీస్ రద్దు కోరుతూ ఉద్యమ కార్యాచరణ లో భాగంగా బుధవారం నాడు యూటిఎఫ్ మండల శాఖ అధ్యక్షులు యం ప్రసాద్ ఆధ్వర్యంలో వంగర మండల పరిషత్ అధ్యక్షులు ఉత్తరావల్లి సురేష్ ముఖర్జీ ను, వైస్సార్సీపీ మండల కన్వీనర్ జడ్పీటీసీ సభ్యులు కరణం సుదర్శన్ రావు ను కలిసి వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా అధ్యక్షులు యం ప్రసాద్ మాట్లాడుతూ సీపీస్ విధానం వలన ఎటువంటి లాభం లేకపోగా తీవ్ర అన్యాయం కలిగించే విధంగా ఉందని, దీని వలన ఉద్యోగులకు జీవిత భద్రత లేకుండా పోతుందని తెలియజేసారు. సీపీస్ రద్దు చేసి పాతపెన్షన్ విధానం పునరుద్ధరణ చేస్తామని హామీ ఇచ్చి తమ మేనిఫెస్టో నందు చేర్చిన పార్టీకు వచ్చే ఏప్రిల్ లో జరగబోయే ఎన్నికల్లో సీపీస్ ఉద్యోగులు, వారి కుటుంబ సభ్యులు ఓటు వేయాలని నిర్ణయం తీసుకోవడం జరిగిందన్నారు. ఈ విషయం లో మీ పార్టీ వైఖరిని తెలియజేసి,సీపీస్ రద్దు పై బహిరంగ ప్రకటన చేయాలని, తమరు అదినాయకత్వం కు తెలియజేసి ఎన్నికల మానిఫెస్టో లో చేర్పించి సీపీస్ ఉద్యోగులకు న్యాయం చేయాలని కోరారు. ఈ కార్యక్రమం లో మండల యూటిఫ్ కోశాధికారి భి శ్రీనివాసరావు,మండల కార్యదర్శి బొక్కెల చంద్రమౌళి,జిల్లా కౌన్సిల్ సభ్యులు బి సింహాచలం, కె శ్రీనివాసరావు, వై జయరాం మరియు పి మురళి పాల్గొన్నారు.

## గోవిందా నామాలు పుస్తకాలు పంపిణీ



**బొబ్బిలి, జులై 3, మేజర్‌న్యూస్:** బొబ్బిలి పట్టణంలో శ్రీళభూసమేత వేంకటేశ్వరస్వామి దేవాలయంలోగోవిందనామలేఖనం పుస్తకాలు మరియు హిందూధర్మాన్ని ప్రచారం చేయు కరపత్రాలు బుధవారం పంపిణీ కార్యక్రమంచేపట్టడం జరిగింది. ఈ కార్యక్రమంలో సమరసతసేవాఫౌండేషన్ నాలుగు మండలాల ధర్మప్రచారక్ ధూపంవాసు చేపట్టారు, భగవన్నామస్మరణ ద్వారా హైందవధర్మాన్ని రక్షించే లక్ష్యంగా అందరూ కలసిరావాలని వాసు అన్నారు.ఆలయఅర్చకులు, ధర్మకర్తలు, భక్తులు, మరియు శ్రీమరిపివేణు పాల్గొన్నారు.

## నామినేటెడ్ పదవి ఇవ్వండి

### సీఎం బాబును కోరిన టీడీపీ క్లస్టర్ ఇన్‌ఛార్జి తిరుమల దేవి



**విశాఖపట్నం, జూలై 3, మేజర్ న్యూస్:** దాదాపు మూడు దశాబ్దాలకు పైగా టీడీపీ అభివృద్ధికి కృషి చేస్తున్న తమకు పార్టీ సముచిత స్థానం ఇవ్వాలని సీఎం చంద్రబాబును జీవీఎంసీ 33వ వార్డు క్లస్టర్ ఇన్‌ఛార్జి విల్లూరి తిరుమల దేవి కోరారు. ఈ మేరకు బుధవారం తెలుగు దేశం పార్టీ మంగళగిరి కేంద్ర కార్యాలయంలో చంద్రబాబును కలిసి అభి నందనలు తెలిపారు. తన భర్త డాక్టర్ చక్రవర్తి, తాను గత ముప్పై ఏళ్లుగా పార్టీ ఆదేశాలను తూచా తప్పకుండా ఆచరిస్తూ క్రమశిక్షణ గల కార్యకర్తగా ఎన్నో కార్యక్రమాలు చేపట్టినట్లు చంద్రబాబు దృష్టికి తీసుకువెళ్లారు. దీర్ఘకాలంగా పార్టీలో కొనసాగుతున్న నాకు కానీ నా భర్త చక్రవర్తికి గానీ శాసనమండలి సభ్యత్వం లేదా రాష్ట్రస్థాయి నామినేటెడ్ చైర్మన్ పదవి కేటాయించాలని కోరుతూ తిరుమలాదేవి వినతి పత్రం సమర్పించారు. అందుకు సీఎం చంద్రబాబు సానుకూలంగా స్పందించారు. భవిష్యత్తులో మంచి అవకాశం కల్పిస్తామని హామీనిచ్చారు.

## ఈనెల 10లోపుకౌలు రైతులను గుర్తించండి

### ఏఓ కన్న బాబు



**వంగర, జూలై 3, మేజర్‌న్యూస్:** మండలంలో గల గ్రామాల్లో ఈనెల 10లోపుకౌలు రైతులనుగుర్తించాలని మండల వ్యవసాయాధికారి తట్టుకోట కన్నబాబు, విలేజ్ అగ్రికల్చర్ అసిస్టెంట్లు ను వీఆర్వో లను కోరారు.బుధవారం సాయం కాలం మండల తహసీల్దార్ కార్యాలయం నందు మండల వ్యవసాయ అధికారి, ఉప-తహసీల్దార్ అధ్యక్షతన గ్రామ రెవెన్యూ అధికారులకు, గ్రామ వ్యవసాయ సహాయకులకు, పంచాయతీ కార్యదర్శులకు, కౌలు రైతులతోనిర్వహించిన సమావేశం నిర్వహించారు.ఈ సమావేశంలో ఆయన కౌలు రైతులను గుర్తించుటం చేపట్టాలన్నారు. ఈనెల 3 నుంచి 10 లోపు ప్రతి గ్రామంలో సిసిఆర్సి రైతుల ఎంపికపై సమావేశాలు నిర్వహించి, ఆ సమావేశాలలో కౌలు రైతులను గుర్తించాల్సిన బాధ్యత గ్రామస్థాయి కమిటీ సభ్యులు గ్రామ రెవెన్యూ అధికారులు, గ్రామ వ్యవసాయ సహాయకులు ,పంచాయతీ కార్యదర్శులు రైతులను గుర్తించాలని సూచించారు. సిసిఆర్సి కార్డుల ద్వారా పంట రుణాలు, విత్తనాలు, ఎరువులు వరి పంట కొనుగోలు సిసిఆర్సి కార్డు ఉపయోగపడుతుందని తెలియజేశారు. ఈ కార్యక్రమంలోఉపతహసిల్దార్ సుందర్ రావు మాట్లాడుతూ గ్రామస్థాయి కమిటీ సభ్యులైన ప్రతి ఒక్కరూ సమావేశాలకు హాజరై కౌలు రైతులను గుర్తించాలని సూచించారు. ఈకార్యక్రమంలో వ్యవసాయ అధికారి టి కన్నబాబు ఉపతాహసిల్దార్ సుందర్ రావు ఎంపీడీవో సాల్మన్ రాజ్ గ్రామ వ్యవసాయ సహాయకులు గ్రామ రెవెన్యూ అధికారులు పంచాయతీ కార్యదర్శులు పాల్గొన్నారు.

### ఎమ్మెల్యే ఎంజీఆర్‌కు తమ సమస్యలపై

## వినతి పత్రం అందజేసిన అంగన్వాడీ కార్యకర్తలు



**పాతపట్నం, జూలై 3, మేజర్‌న్యూస్:** పాతపట్నం నియోజక వర్గంలో ఉన్న అంగన్వాడి వర్కర్స్ యూనియన్ నాయకులు మరియు సభ్యులు ఈ రోజు ఎమ్మెల్యే మామిడి గోవిందరావుకు కలిసి తాము తమ డిమాండ్ల పరిష్కారం కోసం గతంలో చేసిన దీక్షలకు గానూ గత ప్రభుత్వం ఇచ్చిన హామీలతో పాటు మాకు న్యాయబద్ధంగా సమకూర్చాల్సిన హక్కులను కూటమి ప్రభుత్వం తీర్చాలని, తమరు మా సమస్యలను సీఎం దృష్టిలో పెట్టి మాకు సరైన న్యాయం చేయాలని అలాగే అంగన్వాడీలు సమ్మె ఒప్పందంలో అంగీకరించిన అంశాలను, మినిట్స్ కాఫీ ఆధారంగా జీవోలను ఇవ్వాలని కోరుతూ వినతి పత్రం అందజేశారు.

## నేడే పాతపట్నం పోలీస్ స్టేషన్లో బైక్ వేలం పాట



**పాతపట్నం, జూలై 3, మేజర్‌న్యూస్:** పాతపట్నం పోలీస్ స్టేషన్ వద్ద గురువారం ఉదయం 11.00 గంటలకి పాత కేసులో సీజ్ చేసిన హీరో హోరిండా స్ప్లెండర్ మోటార్ సైకిల్ బహిరంగ వేలం వేస్తున్నట్లు ఎస్ఐ తెలిపారు. ఆసక్తి కలిగినవారు ఎవరైనా వేలం పాటలో పాల్గొనవచ్చునన్నారు. వేలం పాటలో పాల్గొనే వారు తప్పని సరిగా ఆధార్ కార్డు జిరాక్స్, 1000రూ/ డిపాజిట్ చేసుకోవాలని ఎస్సై మహమ్మద్ యాసిన్ పేర్కొన్నారు.

### పాతపట్నంలో ఘనంగా

## నిర్వహించిన ఇండియాన్ క్రిస్టియన్స్ డే సెలబ్రేషన్స్



**పాతపట్నం,జులై 3, మేజర్‌న్యూస్:** పాతపట్నం జెసిపిఈఎం చర్చిలో బుధవారం ఇండియన్ క్రిస్టియన్‌డే వేడుకను పాస్టర్ జి ప్రసాద్ ఆధ్వర్యంలో ప్రత్యేక ప్రార్థనలతో ఘనంగా నిర్వహించారు ఈ కార్యక్రమంలో పాతపట్నం, మెలియపుట్టి, జలుమూరు, హిరమండలం, కొత్తూరు, మండలం లాతో పాటు ఒడిస్సా గజపతి జిల్లా పాస్టర్‌లు పాల్గొన్నారు.

## అమ్మ కోసం ఒక మొక్క నాటాలి



**కోటబొమ్మాళి, జులై 3, మేజర్‌న్యూస్:** దేశ ప్రధాని నరేంద్రమోదీ పిలుపు మేరకు అమ్మ కోసం ఒక మొక్క నాటాలి కార్యక్రమంలో బాగంగా మండల బీజేపీ అధ్యక్షుడు మెట్ట తిరుమలరావు హరిశ్చంద్రపురం చెరువు గొట్టుపై మొక్కలు నాటారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నా చిన్నతనంలో రోడ్లు పక్క పెరటిలో, కళ్ళల్లో ఎక్కడ బడితే అక్కడ మొక్కలు కనిపించేవని క్రమేపి అవి కనుమరుగైయాయన్నారు. దీంతో వర్షాలు పడక, ఎండలు ఎక్కువై ప్రజలు నానా ఇబ్బందులు పడుతున్నారని, దీనికి కారణం చెట్లు లేకపోవడమేనని తెలుసుకొని

## అల్లూరి సీతారామరాజు మట్టుపెట్టిన బ్రిటిష్ సైనికుల సమాధుల ప్రదేశాన్ని పరిరక్షించండి



**నర్సీపట్నం అర్బన్, జూలై 3, మేజర్ న్యూస్:** దేశ స్వాతంత్ర్యం కోసం ప్రాణ త్యాగం చేసిన విప్లవ వీరుడు అల్లూరి సీతారామ రాజు పోరాటం విశాఖ ఏజెన్సీలో 1922 నుండి 1924 వరకు కొనసాగింది. ఈ పోరాటంలో అనేకమంది గిరిజన పోరాట యోధులు మృత్యువాత పడ్డారు.అతి చిన్న వయసులోనే అల్లూరి సీతారామరాజు కూడా దేశ స్వాతంత్ర్యం కోసం ప్రాణ త్యాగం చేసి చరిత్రలో చిరస్థాయిగా నిలిచిపోయారు. అయితే అల్లూరి అనుచరుల చేతిలో ఇద్దరు ప్రముఖ బ్రిటిష్ సైనిక అధికారులు కూడా మృత్యువాత పడ్డారన్న విషయం అతి కొద్ది మందికే తెలుసు. ప్రస్తుత అల్లూరి సీతారామరాజు జిల్లా పరిధిలోని కొయ్యూరు మండలం శరభన్నపాలెం ఎగువన గల దామనాపల్లి ఘాట్లో 1922 సెప్టెంబర్ 24వ తేదీన అల్లూరి అనుచరుల చేతుల్లో ఇద్దరు బ్రిటిష్ సైనిక్ అధికారులు మృత్యువాత పడ్డారు. కల్నల్ నైవేలి హైటెర్, స్కాట్ కవర్డ్ అనే ఇద్దరు సైనిక అధికారులను అల్లూరి అనుచరులు మాటు వేసి కాల్చి చంపారు. ఘటనా స్థలం నుండి వీరి మృతదేహాలను తెచ్చేందుకు కూడా అప్పట్లో బ్రిటిష్ పాలకులు ధైర్యం చేయలేకపోయారు. కేవలం అల్లూరి సీతారామరాజు అనుమతితోనే బ్రిటిష్ పాలకులు ఇద్దరు సైనిక అధికారుల మృతదేహాలను రెవెన్యూ డివిజన్ కేంద్రమైన నర్సీపట్నం తీసుకొని వచ్చి పట్టణ శివార్లలో గల ఖాళీ స్థలంలో ఖననం చేశారు. అదే స్థలంలో అప్పటికే వయస్సు రీత్యా మృతి చెందిన గొలుగొండ సంస్థానంలో బ్రిటిష్ ప్రతినిధిగా ఉన్న జేమ్స్ గిప్సన్ సమాధి కూడా ఉండడంతో అల్లూరి సేన చేతుల్లో హతమైన ఇద్దరు సైనిక అధికారుల సమాధులను కూడా అదే ప్రాంతంలో అప్పట్లో బ్రిటిష్ ప్రభుత్వం ఖననం చేసింది. 46 సెంట్లు విస్తీర్ణం గల సమాధుల ఉన్న ప్రాంతాన్ని అప్పట్లో బ్రిటిష్ ప్రభుత్వం నిషిద్ధ భూమిగా ప్రకటించి సమాధుల పరిరక్షణకు పటిష్ట చర్యలు తీసుకుంది.అయితే స్వాతంత్రం అనంతరం ఘనత వహించిన రెవెన్యూ అధికారులు సమాధుల చుట్టూ ఉన్న ఖాళీ స్థలాన్ని సుమారు 10 సెంట్లు విస్తీర్ణం మేరకు కిందిస్థాయి రెవెన్యూ ఉద్యోగులకు ఇతరులకు పట్టాలుగా ఇవ్వడంతో ప్రస్తుతం సమాధులు ఉన్న ప్రాంతం చుట్టూ బహుళ అంతస్తుల భవనాలు నిర్మించారు. 1922-24 సంవత్సరాల మధ్య ఈ ప్రాంతంలో బ్రిటిష్ పాలకులను ఎదిరించి అల్లూరి సీతారామరాజు సాయుధ పోరాటం జరిపారనడానికి ఏకైక సజీవ సాక్ష్యంగా బ్రిటీష్ సైనికాధికారుల సమాధులు ప్రాంతం నర్సీపట్నం నడిబొడ్డున ఉంది.ఇటువంటి ఎంతో చారిత్రాత్మకమైన ఈ ప్రాంతం విలువ ప్రస్తుత మార్కెట్ ధరలు ప్రకారం కోట్లలో ఉండటంతో రాజకీయ,అధికార అండదండలతో సమాధులు ప్రాంతాన్ని కబ్జా చేసే ప్రయత్నాలు ప్రతీ ప్రభుత్వ హయాంలో కొనసాగుతున్నాయి. నర్సీపట్నంలో మెయిన్ రోడ్డు విస్తరణ ప్రక్రియ కోసం పట్టణ మెయిన్ రోడ్డు నానుకొని బ్రిటీష్ సమాధుల ప్రాంతంలో ఉన్న దుకాణాలను మున్సిపల్ అధికారులు తొలగించారు. అయితే ఆక్రమణలు తొలగింపు కేవలం ఒకవైపు జరిగిందే తప్పా,మిగతా మూడువైపులా యధాతథంగా ఉన్నవి.సమాధుల ప్రాంతం చుట్టూ ఉన్న ఆక్రమణలు అన్నింటినీ తొలగించాల్సిన అవసరం ఎంతైనా ఉంది. గత నర్సీపట్నం ఎమ్మెల్యే పెట్ల ఉమాశంకర్ గణేష్ ఈ స్థలాన్ని చారిత్రాత్మకంగా అభివృద్ధి చేస్తామంటూ ఇచ్చిన హామీ మాటలకే పరిమితమైంది. ప్రస్తుత ఎమ్మెల్యే అయ్యన్నపాత్రుడు రాష్ట్ర అసెంబ్లీ స్పీకర్ హోదాలో ఉన్నందున చారిత్రాత్మకమైన ఈ స్థలాన్ని ఆక్రమణదారులు బెడద నుండి రక్షించి, ఏజెన్సీ ముఖద్వారంగా, అల్లూరి మన్య పోరాటానికి, బ్రిటీష్ పాలకులకు ప్రధాన స్థావరంగా పేరొందిన నర్సీపట్నంలో అల్లూరి స్మారక కేంద్రం ఏర్పాటుకు చారిత్రాత్మకమైన ఈ స్థలాన్ని వినియోగించాలని మనవి చేస్తున్నాం. కాగా గత కాంగ్రెస్ ప్రభుత్వ హయాంలో అప్పటి ఎమ్మెల్యే ముత్యాల పాప కృషి ఫలితంగా ఈ స్థలాన్ని పరిరక్షించాల్సిన చారిత్రాత్మక స్థలంగా ప్రకటించి స్వాధీనం చేసుకునేందుకు రాష్ట్ర పురావస్తు శాఖ గెజిట్ నోటిఫికేషన్ కూడా జారీ చేసింది అయితే ఆ తర్వాత రాష్ట్రంలో ప్రభుత్వం మారడంతో ఈ ప్రక్రియ నిలిచిపోయింది. నర్సీపట్నంలో కోట్ల రూపాయలు విలువైన బ్రిటీష్ సైనికాధికారుల సమాధులు ప్రాంతాన్ని కబ్జా చేసేందుకు ఏ పార్టీ అధికారంలో ఉంటే ఆ పార్టీ నేతలు అండదండలతో పలువురు తమ ప్రయత్నాలను కొనసాగిస్తున్నారు.వీరికి రెవెన్యూ, మున్సిపల్ శాఖల మద్దతు కూడా లభిస్తున్నది. ఎంతో చారిత్రాత్మకమైన ఈ ప్రాంతాన్ని పరిరక్షించే బాధ్యత తమది కాదంటే...తమది కాదంటూ రెవెన్యూ, మున్సిపల్ శాఖల అధికారులు తమ బాధ్యత నుండి తప్పించుకునేందుకు ప్రయత్నిస్తున్నారు. ఈ ప్రాంతాన్ని అల్లూరి స్మారక ప్రాంతంగా అభివృద్ధి చేయాలని,పురావస్తు శాఖకు, లేదా పర్యాటక శాఖకు అప్పగించాలంటూ అనేక సంవత్సరాలుగా ప్రజా ప్రతినిధులకు ప్రభుత్వాధికారులకు పలువురు వినతి పత్రాలు అందజేస్తునప్పటికీ ఇంతవరకు ఎటువంటి చర్యలు తీసుకోలేదు. చారిత్రాత్మకమైన బ్రిటీష్ సైనిక అధికారుల సమాధుల ప్రాంతాన్ని పరిరక్షించేందుకు నర్సీపట్నం ఎమ్మెల్యే,అనకాపల్లి జిల్లా కలెక్టర్, నర్సీపట్నం మున్సిపల్ కమిషనర్ తగు చర్యలు తీసుకోవాల్సిన అవసరం ఎంతైనా ఉంది. పీవీ.సత్యనారాయణరావు వెటరన్ జర్నలిస్ట్ అల్లూరి స్మారక ప్రాంతాల పరిరక్షణ కమిటీ, నర్సీపట్నం. 8985887707

## పెదిరెడ్డి చిట్టిబాబుని కలిసిన 108 సిబ్బంది



**పాయకరావుపేట, జులై 3, మేజర్‌న్యూస్:** పాయకరావుపేట పిహెచ్సి పరిధిలో పనిచేస్తున్న 108, 104 సిబ్బంది బుధవారం టిడిపి మండల అధ్యక్షుడు పెదిరెడ్డి చిట్టిబాబును మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రాత్రి పగలు కష్టపడుతున్న తమకు ఉండటానికి కార్యాలయం లేదని డెక్కన్ కంపెనీ వారితో మాట్లాడి తమకు శాశ్వత కార్యాలయాన్ని ఏర్పాటు చేయవలసిందిగా చిట్టిబాబుని కోరారు. సానుకూలంగా స్పందించిన చిట్టిబాబు రెండు రోజుల్లో హోమ్ మినిస్టర్ అనిత అపాయింట్మెంట్ తీసుకుని సమస్యను ఆమె దృష్టికి తీసుకెళ్తానని మాట ఇచ్చారు. ఈ లోపు నివేదికను తయారు చేసుకొని సిద్ధంగా ఉండమని 108 సిబ్బందిని సూచించారు. ఈ కార్యక్రమంలో జనసేన పట్టణ అధ్యక్షుడు ఆచంట దొర,108,104 సిబ్బంది రాము, కృష్ణమరాజు, శ్రీనివాస్, చంద్రమౌళి, సంతోష్ శివలక్ష్మి, కుమారి పాల్గొన్నారు.

## సూర్య, వార్తకు స్పందన

### జూలై 1వ తారీకు వచ్చిన జట్లమ్మకొండకబ్జా వార్తకుస్పందించిన తహసిల్దార్



**ఆనందపురం, జులై 3, మేజర్‌న్యూస్:** జట్లమ్మ కొండ పరిసరాలను పరిశీలించిన హేమంత్ కుమార్ విలేకరులతో మాట్లాడుతూ ప్రభుత్వ స్థలాలను ఎవరైనా కబ్జా చేసినట్లయితే చట్టపరమైన చర్యలు తీసుకుంటామని, అక్రమ దారులను వదిలిపెట్టే ప్రసక్తే లేదని ప్రభుత్వ స్థలాలను కాపాడాల్సిన బాధ్యత ప్రభుత్వాధికారులకు ఉందని స్థలం పరిశీలన చేశామని తెలిపారు తహసిల్దార్ తో పాటు ఆర్ ఐ మణికంత, వీఆర్వో అప్పలరాజు, పాల్గొన్నారు.

## ప్రభుత్వ పాఠశాలలోనే ఉత్తమ విద్య

### ఎమ్మెల్యే బగ్గు రమణమూర్తి



**నరసన్నపేట, జూలై 3, మేజర్‌న్యూస్:** పోలాకి మండలం, మబాగం జిల్లాపరిషత్ఉన్నతపాఠశాలలో,విద్యార్థులకు, ప్రభుత్వం అందజేసిన విద్యా కానుక పుస్తకాలు, యూనిఫాం, స్కూల్ బ్యాగ్ విద్యార్థులకు అందజేసిన నరసన్నపేట శాసనసభ్యులు బగ్గు రమణమూర్తి. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రభుత్వ పాఠశాలలలోనే ఉత్తమ విద్య అందుతుందని, అనుభవజ్ఞులైన ఉపాధ్యాయుల బోధనలో విద్యార్థులు ప్రగతి పథంలో పయనించాలని, ప్రభుత్వం అందిస్తున్న సదుపాయాలతో విద్యపై శ్రద్ధ చూపి ఉన్నత స్థానాలకు చేరుకోవాలని ఆకాంక్షించారు. విద్యకు చంద్రబాబు నాయకత్వంలోని కూటమి ప్రభుత్వం ప్రథమ ప్రాధాన్య తెలుస్తుందని, దానిలో భాగంగా మెగా డీఎస్సీ ద్వారా ఉపాధ్యాయ నియమకానికినోటిఫికేషన్ ఇవ్వడం జరిగిందని, ప్రభుత్వ పాఠశాలలను బలోపేతం చేయడానికి ప్రభుత్వం వేగవంతమైన చర్యలు తీసుకుంటుందని రమణమూర్తి అన్నారు. అనంతరము పాఠశాల ఉపాధ్యాయిని ఉపాధ్యాయులు ఎమ్మెల్యేను సత్కరించారు.

## ఇసుక తరలిస్తున్న ట్రిప్పర్ స్వాధీనం



**నరసన్నపేట, జూలై 3, మేజర్‌న్యూస్:** నరసన్నపేట సత్యవరం జంక్షన్ జాతీయ రహదారిపై 18 టన్నుల ఇసుకతో నరసన్నపేట వైపు వస్తున్న టిప్పర్ను స్వాధీనం చేసుకోవడం జరిగిందని, స్థానిక పోలీస్ స్టేషన్లో అప్పగించి కేసు నమోదు చేసినట్లు స్పెషల్ ఎన్ఫోర్స్మెంట్ ఎస్పై కావ్య జానకి తెలియజేశారు. శ్రీకాకుళం రూరల్ మండలం బైరి పంచాయతీ లింగాల వలస నుండి ఇసుకను తరలిస్తున్నట్లు, అక్రమ ఇసుక వ్యాపారులపై కఠిన చర్యలు తీసుకుంటామని ఆమె ఒక ప్రకటనలో తెలియజేశారు.

### నిరంతరాయంగా సాగుతున్న

## అన్నా క్యాంటీన్ 440 రోజులకు చేరువ



**శ్రీకాకుళం, జూలై 3, మేజర్‌న్యూస్:** సంకల్పబలానికి ఎటువంటి అవంతరాలు అడ్డుకావని నిరూపిస్తూ గొండు శంకర్ తలపెట్టిన అన్నా క్యాంటీన్ నిత్య నారాయణ సేవ 440 రోజులుగా నిరాటంకంగా కొనసాగుతోంది. నగరంలోని ఏడురోడ్ల కూడలి, పాత బస్టాండ్ ప్రాంతాల్లో నిత్యం వందలాదిమంది ఆకలి తీరుస్తూ శంకర్ లక్ష్యాన్ని నెరవేరుస్తోంది. పేదలు, అనాధలు, అన్నార్తులు ఆకలితో అలమటించకూడదన్న ఉద్దేశ్యంతో టీడీపీ హయాంలో ఏర్పాటు చేసిన అన్నా కాంటీన్లను వైసీపీ ప్రభుత్వం రద్దు చేసిన తరుణంలో నాడు చంద్రబాబు స్ఫూర్తితో అయన జన్మదినాన్ని పురస్కరించుకుని గొండు శంకర్ ప్రారంభించిన ఈ మహాయజ్ఞం ఒక్కరోజు కూడా విరామం లేకుండా కొనసాగుతూ నేటికీ 440 రోజులు పూర్తి చేసుకొంది.

### టూ వీలర్ మెకానిక్ కార్యక్రమంలో

## పాల్గొన్న ఎమ్మెల్యే బేబినాయన



**బొబ్బిలి, జూలై 3, మేజర్‌న్యూస్:** బొబ్బిలి పట్టణం లో జరిగిన టూ వీలర్ మెకానిక్ కార్యక్రమం రాజా కళాశాల గ్రౌండ్ లో బుధవారం ఎమ్మెల్యే ఆర్ వి ఎస్ కె కె రంగారావు (బేబినాయన) పాల్గొన్నారు. ఈ సందర్భంగా బేబీనాయన మాట్లాడుతూ ఈ ప్రపంచ టూ వీలర్ మెకానిక్ దినోత్సవంలో పాల్గొనడం ఆనందంగా ఉందని తెలిపారు. అనంతరం మెకానిక్ లకు బేబీ నాయన స్వీట్లు పంచిపెట్టారు. ఈ కార్యక్రమంలో పలువురు మెకానిక్ లు పాల్గొన్నారు.

# జ్యోతి ఐటిఐలో టీసీఎస్ జాబ్ మేళా



**పార్వతీపురం, జులై 3, మేజర్‌న్యూస్:** పట్టణంలోని జ్యోతి ప్రైవేట్ ఐటిఐ ప్రాంగణంలో టిసిఎస్ సంస్థ నిరుద్యోగ యువతకి జాబ్ మేళాను బుధవారం ఉదయం నిర్వహించింది. ఐటిఐ పరిధిలో ఎలక్ట్రిషన్ ట్విట్టర్ ట్రేడ్లలో రెండు సంవత్సరాల విద్యాభ్యాసం పూర్తి చేసుకున్న మరియు రెండవ సంవత్సరంలో విద్యాభ్యాసం చేస్తున్న వారికి తీసే సంస్థ జాబ్ మేళా నిర్వహించింది. ఉత్సాహవంతులైన ఆసక్తిగల విద్యార్థులను మూడు నెలలపాటు చెన్నై రాష్ట్రం కాంచీపురం కేంద్రంగా శిక్షణ ఇవ్వడంతో పాటు శిక్షణ కాలంలో ఉచిత వసతి భోజన సదుపాయాలను కల్పించనున్నట్లు అలాగే టి సి ఎస్ సంస్థలోనే శిక్షణ అనంతరం ఉద్యోగ అవకాశాలను నిరుద్యోగ యువతకు ఇవ్వనున్నట్లు ఈ సందర్భంగా టిసిఎస్ సంస్థలో సీనియర్ ఎలక్ట్రికల్ ఇన్స్పెక్టర్ డి. కాంతారావు తెలిపారు. విద్యార్థుల ఆసక్తి గమనించే క్రమంలో సంస్థ యొక్క విధి విధానాలు వారి భవితకు ఉపయుక్తమయ్యే ఉద్యోగ పరిస్థితులను ప్రసారం చేసి చూపించారు. అయితే కళాశాల డైరెక్టర్ మురళి తో మాట్లాడి ఆసక్తిగల నిరుద్యోగ యువతకు ముఖ్యంగా ఎలక్ట్రికల్ పేరులో శిక్షణ పూర్తి చేసుకున్న వారికి టిసిఎస్ లో శిక్ష ఉపాధి అవకాశాలు నిమిత్తం సిఫార్సు చేయాలని కోరారు. కార్యక్రమంలో జ్యోతి ఐటిఐ అధ్యాపక బృందం ఉన్నారు. గత 15 ఏళ్లుగా జ్యోతి అయితే ఆవిర్భావం నుండి నేటి వరకు అంచలంచలుగా విద్యార్థులకు మెరుగైన క్లాస్ రూమ్ బోధనతో పాటు నైపుణ్య అభివృద్ధి శిక్షణ ఇవ్వడం ద్వారా వారి భవిష్యత్తుకు బంగారు బాటలు వేస్తుందని ముఖ్యంగా వివిధ సంస్థల సహకారంతో క్యాంపస్ ఇంటర్వ్యూలను చేపట్టి విద్యార్థులకు ఉద్యోగ అవకాశాలను కల్పిస్తున్నట్లు అందులో భాగంగానే బుధవారం టిసిఎస్ సంస్థ ద్వారా ప్రాంగణ ఎంపికలు చేపట్టినట్లు డైరెక్టర్ మురళి ఈ సందర్భంగా తెలిపారు.

## సొంత నిధులుతో స్నానాల రేవు మెట్లు నిర్మాణం అభినందనీయం

### :సారవకోట మండల టీడీపీ అధ్యక్షులు కత్తి'రి



**సారవకోట, జులై 3, మేజర్‌న్యూస్:** సారవకోట మండలం గుమ్మపాడు పంచాయతీ అక్కివలస గ్రామంలో వంశధార మెయిన్ లెఫ్ట్ సైడ్ కెనాల్ పైన అక్కివలస గ్రామ కాపరస్థులు పెద్దలు హనుమంతు రామారావు, కుమారలు తమ సొంతనిధులుతో రూ.1.20 లక్షలు విలువతో గ్రామస్తులు ఇబ్బందులు దృష్టిలో పెట్టుకొని స్నానానికి అనుకూలంగా స్టెప్స్ నిర్మాణం పూర్తి చేసి ప్రారంభోత్సవ కార్యక్రమంలో నన్ను కూడా భాగస్వామ్యం చేయటం సంతోషాదయాకమని సారవకోట మండల టీడీపి అధ్యక్షులు కత్తి'రి వెంకటరమణ అన్నారు. గ్రామస్తులకు స్నానాలకు అనువుగా సొంత నిధులుతో స్టెప్స్ నిర్మాణం చేసిన దాతల కుటుంబానికి కత్తిరి వెంకటరమణతో పాటు గ్రామస్తులు అభినందనలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో నిర్మాణ దాత కుమారుడు హనుమంతు చిన్నికృష్ణ దంపతులు పూజ కార్యక్రమాలు చేశారు. ఈ కార్యక్రమంలో హనుమంతు లక్ష్మీనారాయణ, వెంకటరమణమూర్తి ,రాజు,ఇట్రారాజుల శ్యాం, ఇలపండి లక్ష్మణ్, సత్తారు సీతారామ్, రెడ్డి కృష్ణమూర్తి,కుర్మాపు ఈశ్వర్, రాము, బోరిగి భాస్కర్, పేడాడ అప్పలనాయుడు, ఇలాపండి బాలకృష్ణ, బామ్మిడి సంతోష్, హనుమంతు సన్యాసినాయుడు, ఐలపండి రమణమ్మ, దుప్పల రామన్న తదితరులు పాల్గున్నారు.

## విద్యారంగ సమస్యలపై డీఈఓకు యుటిఎఫ్ వినతి



**నరసన్నపేట, జూలై 3, మేజర్‌న్యూస్:** విద్యారంగ ,ఉపాధ్యాయుల సమస్యలపై ఆంధ్రప్రదేశ్ ఐక్య ఫెడరేషన్ (యుటిఎఫ్) ఆధ్వర్యంలో జిల్లా విద్యాశాఖ అధికారి కే వెంకటేశ్వరరావుకు యుటిఎఫ్ నాయకత్వం ప్రాతినిధ్యం ఇవ్వడం జరిగింది. జిల్లా విద్యాశాఖ కార్యాలయంలో పెండింగ్ లో ఉన్న మెడికల్ రీయంబర్స్మెంట్, సర్వీస్ రెగ్యులరైజేషన్, పాస్పోర్ట్ ఎన్ఓసీ సమస్యలను త్వరితగతిన పరిష్కరించాలని, జిల్లాలో విద్యార్థులకు పాఠ్యపుస్తకాలు అన్ని టైటిల్స్ సకాలంలో అందజేయాలని, ప్రభుత్వం మంజూరు చేసే కిట్లను పాఠశాల పాయింట్ వద్దకు సరఫరా చేయాలని, యుడైస్ లో సాంకేతిక లోపాలను సవరించాలని, పలువురు విద్యార్థులు పాఠశాలల్లో చేరే సందర్భాల్లో పూర్వపు పాఠశాలలో వారి పేరును ఆన్లైన్లో వెంటనే తొలగించే ఏర్పాట్లు చేయాలని, ఎన్నికల విధులు నిర్వహించే ఉపాధ్యాయ సిబ్బందికి డ్యూటీ సర్టిఫికెట్ మంజూరు చేసేందుకు సంబంధిత తహసీల్దారులకు విద్యా శాఖ నుండి కోరాలని, ఉపాధ్యాయులు కొరత ఉన్నచోట విద్యా వాలంటీర్లను నియమించి ప్రత్యామ్నాయ ఏర్పాట్లు చేయాలని ,ఆన్లైన్ వర్క్ చేయుట నిమిత్తము ఉన్నత పాఠశాలలో కంప్యూటర్ ఆపరేటర్ను నియమించాలని కోరడం జరిగింది. జిల్లా విద్యాశాఖ అధికారి సానుకూలంగా స్పందించి సమస్యలు పరిష్కరిస్తానని హామీ ఇచ్చారు ఈ కార్యక్రమంలో యుటిఎఫ్ రాష్ట్ర కార్యదర్శి ఎస్ కిషోర్ కుమార్ ,జిల్లా అధ్యక్ష ప్రధాన కార్యదర్శులు ఎల్ బాబురావు ,బి శ్రీరామ్మూర్తి ,జిల్లా కార్యదర్శి హెచ్. అన్నాజీ రావు ,జి సురేష్, జిల్లా నాయకులు ఎల్ కోదండరామయ్య ,ఆర్ త్రినాధ రావు ,వైకుంఠరావు తదితరులు పాల్గొన్నారు.

# వృక్షాలుంటేనే మనుషులు బతకగలిగేది



**శ్రీకాకుళం, జూలై 3, మేజర్‌న్యూస్:** చెట్లుంటేనే మనుషులు బతకగలుగుతారని, ప్రకృతిని కాపాడేదీ వృక్షాలేనని శ్రీకాకుళం జిల్లా ఉద్యానవనశాఖ సహాయ సంచాలకులు రత్నాల వెంకటవరప్రసాద్ అన్నారు. బుధవారం ఆర్ట్స్ కళాశాల ఆవరణలో స్టార్ వాకర్స్ క్లబ్ వ్యవస్థాపకులు గేదెల ఇందిరా ప్రసాద్, గజల్స్ గాయకులు డాక్టర్ మంతెన వాసుదేవాచారి పుట్టిన రోజుల వేడుకల్ని సహచర నడక సంఘాల ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ప్రసాద్ మాట్లాడుతూ జిల్లాలో హరిత వనాల పెంపకానికి వివిధ అనుబంధ శాఖల సహకారాన్ని తీసుకొని చర్యలు చేపట్టామన్నారు. క్లబ్ కో-ఆర్డినేటర్ శాసపు జోగినాయుడు ఆధ్వర్యంలో జరిగిన ఈ వేడుకల్లో ఇందిరా ప్రసాద్, వాసుదేవాచారి సేవల్ని పలువురు వక్తలు కొనియాడారు. వారంతా కొన్ని మొక్కల్ని నాటారు. కార్యక్రమంలో వాకర్స్ ఇంటర్నేషనల్ ప్రతినిధులు పీజీ గుప్తా, రావాడ కైలాసరావు, బీవీ రవిశంకర్, బి.దేవీ ప్రసాద్, బొడ్డేపల్లి ప్రసాద్ రావు, సింహాద్రి వేణుగోపాల్, గంజి ఎజ్రా, బరాటం శ్రీనివాస్, రామ్ భాయి, స్రవంతి, వాసంతి, గేదెల లక్ష్మీ, గొర్లె వాసుదేవరావు, ఎస్. సంజీవరావు, మలిపెద్ది మల్లిబాబు, గోళీ ఉమా మహేశ్వర రావు, సంతోష్, గురు ఆనందరావు తదితరులు పాల్గొన్నారు.

## జూలై 10 డిమాండ్స్ డే ను జయప్రదం చేయండి: సిఐటియు



**బొబ్బిలి, జూలై 3, మేజర్‌న్యూస్:** గత ఎన్నికల్లో కార్మికులకు నష్టం చేసే విధానాలను అనుసరించిన రాష్ట్రంలో వైసీపీ ప్రభుత్వాన్ని ఓడించారు. దేశంలో బిజెపికి మెజార్టీని తగ్గించారు. సిఐటియు జిల్లా అధ్యక్షులు పి. శంకర్రావు అన్నారు. మూడోసారి అధికారంలోకి వచ్చిన ఎన్డీఏ మోడీ ప్రభుత్వం కార్మికులకు నష్టం చేసే లేబర్ కోడ్స్ అమలు చేయడానికి సిద్ధపడుతుంది. కార్మికులకు కనీస వేతనం 26000/-అమలు కావడం లేదు. గత ప్రభుత్వంలో మోడీ అనుసరించిన దుర్మార్గమైన విధానాలనే మళ్లీ అమలు చేస్తున్నట్లు తమ ప్రసంగంలో కనబడుతుంది. గతంలో ఐపీసీ సెక్షన్ రద్దుచేసి భారత న్యాయ సంహిత చట్టాలను జూలై 1 నుండి అమలు చేస్తున్నారు. ఇవి భారత ప్రజానీకానికి తీవ్రమైన నష్టం 124 ఏ రద్దు చేయాలని సుప్రీంకోర్టు చెబితే రాజ ద్రోహం బదులు దేశద్రోహం గా మార్చారు. దేశంలో ప్రైవేటీకరణ కొనసాగిస్తామని చెబుతున్నారు. నగదు బదిలీకరణకు మోడీ ప్రభుత్వం సిద్ధమవుతుంది. వీటన్నిటి పైన జూలై 10 దేశవ్యాప్తంగా కోర్కెల దినంగా పాటించాలని కార్మిక వర్గానికి విజ్ఞప్తి చేస్తున్నాం ఈ కార్యక్రమాన్ని జయప్రదం కు అందరూ బొబ్బిలి ఎమ్మార్వో ఆఫీస్ కు రావాలని ఆశా వర్కర్లకు తెలియజేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో యూనియన్ అధ్యక్షురాలు లంక శాంతమ్మ, మీసాల లక్ష్మి ఆశాలు పాల్గొన్నారు.

# గుప్పిడి పేటలో గ్రామసభ



**నరసన్నపేట, జూలై 3, మేజర్‌న్యూస్:** పోలాకి మండలం గుప్పిడిపేట గ్రామంలో సర్పంచ్ నంది పిల్లి దండాసి ఆధ్వర్యంలో గ్రామ సభ నిర్వహించారు. ఈ గ్రామ సభలో గ్రామ సచివాలయ సిబ్బంది ఉపాధ్యాయలు, వైద్య సిబ్బంది అంగన్వాడీలు, సచివాలయ సిబ్బంది గ్రామ ప్రజా ప్రతినిధులు పార్టీ ముఖ్య నాయకులు గ్రామ పెద్దలు కలిసి గ్రామ అభివృద్ధి కోసం సేకరించవలసిన నిధులు గురించి మరియు అధికారులు ప్రజా ప్రతినిధులు ప్రజలు స్నేహిపూర్వకంగా మెసులుకొని కలిసి మంచి నిర్ణయాలకు తీసుకొని దిశగా సాగాలని ప్రతి మూడు నెలలకు గ్రామ సభలు నిర్వహించి గ్రామస్థితిగతులు గ్రామ అభివృద్ధి కోసం నిధుల సేకరణ వంటి అంశాలపై చర్చలు జరుపుకోవాలని వీటికి ప్రజలు సహకరించాలని కోరుతూ పంచాయతీ కార్యదర్శి ఆధ్వర్యంలో ఈ సభ జరగడం మంచి శుభ పరిణామం . ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ నందిపిల్లి పైడి తాత ఎంపీటీసీ పైడమ్మ జనసేన పార్టీ పోలాకి మండల అధ్యక్షులు నందిపిల్లి దండాసి గ్రామ పెద్దలు నందిపిల్ల అప్పయ్య గుంటు. దానేసు బుడగట్ల కిరణ్ కుమార్ చక్క రాజయ్య కదిరిగురయ్య కురమయ్య తదితరులు పాల్గొన్నారు.

## నేడు అల్లూరి సీతారామరాజు జయంతి వేడుకలు

**పార్వతీపురం, జులై 3, మేజర్‌న్యూస్:** నేడు జిల్లాలో అల్లూరి జయంతి ఉత్సవాలను ఘనంగా నిర్వహించాలని జిల్లా కలెక్టర్ నిశాంత్ కుమార్ అధికారులను ఆదేశించారు. ఈ మేరకు బుధవారం ఒక ప్రకటనలో తెలిపారు. రాష్ట్ర ప్రభుత్వం అల్లూరి సీతారామరాజు జయంతి వేడుకలను అధికారికంగా నిర్వహించనున్నందున గురువారం ఉదయం 10:30 గంటలకు కలెక్టర్ కార్యాలయ సమావేశ మందిరంలో అల్లూరి సీతారామరాజు జయంతి వేడుకలు నిర్వహించనున్నారు. అధికారులు, సెక్షన్ సూపరింటెండెంట్‌లు, కార్యాలయ సిబ్బంది అందరూ తప్పనిసరిగా హాజరు కావాలని జిల్లా కలెక్టర్ తెలిపారు. అలాగే జిల్లా అధికారులు, డివిజనల్ అధికారులు, తహశీల్దార్లు అల్లూరి సీతారాములు రాజు జయంతి ఉత్సవాలను ఆయా వారి కార్యాలయాల్లో నిర్వహించాలని జిల్లా కలెక్టర్ అధికారులకు సూచించారు.

## పేదరికంపై గెలుపే లక్ష్యంగా ప్రభుత్వ పాలన

### : ఎమ్మెల్యే బగ్గు రమణమూర్తి -ముఖ్యమంత్రి చంద్రబాబుకు ఋణపడి ఉంటాం -ఎమ్మెల్యేను సన్మానించిన దివ్యాంగులు



**నరసన్నపేట, జూలై 3, మేజర్‌న్యూస్:** నరసన్నపేట తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో రాష్ట్ర దివ్యాంగుల కమిటీ సెక్రటరీ ఊన్నా సాయి,జిల్లా దివ్యాంగు ల కమిటీ అధ్యక్షుడు గురుబిల్లి రమణమూర్తి ఆధ్వర్యంలో నరసన్నపేట శాసనసభ్యులు బగ్గు రమణమూర్తి ఘన సన్మానం నిర్వహించారు. తెలుగుదేశం ప్రభుత్వం ఎన్నికలలో ఇచ్చిన హామీ మేరకు 3000 రూపాయలు ఉన్న దివ్యాంగుల పెన్షన్లను 6000 రూపాయలకు పెంచడం పట్ల ఆనందాన్ని వ్యక్తం చేస్తూ, ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడుకు దివ్యాంగులంతా రుణపడి ఉన్నారని, తెలుగుదేశం ప్రభుత్వంలోని వికలాంగుల సంక్షేమంకు పెద్ద పేట వేయబడిందని, ఎటువంటి ఇబ్బందులు కలగకుండా ఇంటి వద్ద ఏదైనా పెన్షన్ అందించిన ప్రభుత్వానికి ప్రత్యేక ధన్యవాదాలు తెలియజేసిన దివ్యాంగులు. ఈ సందర్భంగా శాసనసభ్యులు మాట్లాడుతూ పేదరికంపై గెలుపు లో భాగంగా దివ్యాంగుల పెన్షన్ పెంచడం జరిగిందని పేదల సంక్షేమానికి ప్రభుత్వంకట్టుబడి ఉందని అన్నారు. ఈ కార్యక్రమంలో నరసన్నపేట తెలుగుదేశం పార్టీ నాయకులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## పర్యావరణ పరిరక్షణ అందరి బాధ్యత



**నరసన్నపేట, జూలై 3, మేజర్‌న్యూస్:** పర్యావరణ పరిరక్షణ అందరూ బాధ్యతని, మొక్కలు నాటడం ద్వారా ప్రకృతి సమతుల్యత కాపాడవచ్చునని, నిషేధిత ప్లాస్టిక్ వాడకాన్నిప్రజలందరూ మానుకోవాలని ప్రపంచ ప్లాస్టిక్ నిషేధం రోజు సందర్భంగా నరసన్నపేట పార్టీ కార్యాలయంలో నిర్వహించిన ఒక కార్యక్రమంలో పాల్గొని కార్యాలయ ఆవరణలో మొక్కలు నాటిన నరసన్నపేట శాసనసభ్యులు బగ్గు రమణమూర్తి. ఈ కార్యక్రమంలో నరసన్నపేట తెలుగుదేశం పార్టీ నాయకులు పాల్గొన్నారు.

## హాస్టల్ విద్యార్థులకు ఫ్యాన్లు, లైట్లు వితరణ

### - విద్యార్థులు ఉన్నత స్థాయికి చేరుకోవాలి -ఎస్ఎస్ఆర్ చారిటబుల్ ట్రస్ట్ ఫౌండర్ డాక్టర్ సూర శ్రీనివాసరావు



**శ్రీకాకుళం, జూలై 3, మేజర్‌న్యూస్:** విద్యార్థులు కష్టపడి కాకుండా ఇష్టపడి చదివితే ఉన్నత స్థాయికి చేరుకుంటారని ఎస్ ఎస్ ఆర్ ఫౌండర్ డాక్టర్ సూర శ్రీనివాసరావు అన్నారు. క్రమశిక్షణతో చదివితే లక్ష్యాలు చేరుకోవడం చాలా సులువు అని అన్నారు. ఇంటర్మీడియట్ డిగ్రీలోనే మీ భవిష్యత్తుని నిర్ణయించుకోవడం జరుగుతుందని అన్నారు. శ్రీకాకుళం నగరంలో ప్రభుత్వ బిసి బాలికల కళాశాల వసతిగృహం- 4 విద్యార్థినిలకు ఫ్యాన్లు అందించారు. ఈ సందర్భంగా సూర శ్రీనివాసరావు మాట్లాడుతూ క్రమశిక్షణతో కూడిన విద్యను అభ్యసించడం ద్వారా ఉజ్వల భవిష్యత్తు ఉంటుందని తెలిపారు. మీరంతా భారతదేశ వనితలగా ఎదగాలని ఆకాంక్షిస్తున్నాను అన్నారు. మీరంతా ఎంత క్రమశిక్షణగా ఉన్న తీరు చూస్తుంటే చాలా ఆనందంగా ఉందని అన్నారు. పరీక్షలు పెద్ద సమస్య కానేకాదని, ఆత్మవిశ్వాసంతో ఇష్టంతో చదివి పరీక్షలకు సిద్ధం కావాలన్నారు. చదువుల్లో భవిష్యత్తులో రాణించాలంటే సానుకూల దృక్పథం కలిగి ఉండాలన్నారు. ఈ సందర్భంగా విద్యార్థులు పుష్పగుచ్చం అందించి దుస్సాలతో సత్కరించారు. ఫ్యాన్లు, లైట్లు వితరణ చేసినందుకు హాస్టల్ వార్డెన్ లలిత, విద్యార్థినిలు కృతజ్ఞతలు తెలియజేశారు.

## కళా వెంకట రావు కలిసిన మంత్రి శ్రీనివాస్



**విజయనగరం కలెక్టరేట్, జూలై 3, మేజర్‌న్యూస్:** చీపురుపల్లి నియోజకవర్గం శాసనసభ్యులు, పోలిట్ బ్యూరోసభ్యులు లిశ్రీ కిమిడి కళావెంకట రావులిను రాజాం వారి స్వగృహం లో లిరాష్ట్ర ఎం.ఎస్.ఎం.ఇ, సెర్ప్ శాఖ మంత్రి వర్యులు కొండపల్లి శ్రీనివాస్ మర్యాదపూర్వకంగా బుధవారం కలిశారు. వారితోపాటు గంట్యాడ మాజీ ఎంపీపీ కొండపల్లి కొండలరావు కూడా ఉన్నారు.

### అంబేరుపురంలో డయేరియా
## డెంగ్యూపై అవగాహన కార్యక్రమం



**చోడవరం, జులై 3, మేజర్‌న్యూస్:** మండలంలోని అంబేరుపురం గ్రామంలో డయేరియా, డెంగ్యూ పై అవగాహన కార్యక్రమాన్ని బుధవారం నిర్వహించారు. గవరవరం ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వైద్యా అధికారులు పాల్గొని వర్షాకాలంలో విజృంభించే వ్యాధుల పట్ల ప్రజలకు అవగాహన కల్పించారు. ముఖ్యంగా పరిసరాల్లో నీటి నిల్వలు లేకుండా చూసుకోవడం, వ్యక్తిగత పరిశుభ్రత, కాచి వడపోసిన నీళ్లు తాగడం, దోమల నివారణ చర్యలు తదితరవాటిపై వివరించారు. అంతకు ముందు సీజనల్ వ్యాధుల లో తీసుకోవలసిన జాగ్రత్తలపై పోస్టర్లు ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో టిడిపి సీనియర్ నాయకులు వేగి ముత్యాల నాయుడు, పంచాయతీ అసిస్టెంట్ పెంటకోట కోటి ముత్యాల నాయుడు, హెల్త్ సూపర్వైజర్ పద్మ, ఏఎన్ఎం భువన, హెల్త్ అసిస్టెంట్ జగన్, ఎం ఎల్ హెచ్ పి పావని, ఆశ వర్కర్లు ధనలక్ష్మి ,పీ.లక్ష్మి, ఎస్ .రాధ తదితరులు పాల్గొన్నారు.

### అపోలోలో బోన్ మ్యారో
## ట్రాన్స్ ప్లాంటేషన్ విజయవంతం

**ఆరిలోవ, జులై 3, మేజర్‌న్యూస్:** తీవ్ర రక్తహీనతతో బాధపడుతున్న ఓ యువకుడికి స్థానిక అపోలో ఆసుపత్రిలో బోన్ మ్యారో మార్పిడి శస్త్రచికిత్స విజయవంతంగా జరిగింది. మెడికల్ ఆంకాలజిస్ట్ డాక్టర్. రాజేష్రెడ్డి, తన వైద్య బృందంతో కలిసి శస్త్రచికిత్స నిర్వహించారు. నగరానికి చెందిన పదహారేళ్ల యువకుడు ఎం.యువరాజు 4 సంవత్సరాల వయస్సు నుండి తీవ్రమైన సికిల్ సెల్ అనీమియాతో బాధపడుతున్నాడు. మొన్నటి వరకు మందులతో చికిత్స కొనసాగగా, మందులకు శరీరం స్పందించకపోవడంతో రక్తమార్పిడి, ఎముకల నొప్పి నివారణకు ఆసుపత్రిలో పదేపదే అడ్మిషన్లు పొందుతుండేవాడు. అయితే వ్యాధి తీవ్రత నేపథ్యంలో శస్త్రచికిత్స శరణ్యమని భావించి విజయవంతం చేసినట్లు డాక్టర్. రాజేష్ రెడ్డి పేర్కొన్నారు. బాలుడి అన్న య్య బోన్ మ్యారోను (స్టెమ్ సెల్) యువరాజుకి అమర్చి, మార్పిడి చేసినట్లు తెలిపారు. ఆంధ్రప్రదేశ్లోనే స్టెమ్ సెల్ మార్పిడితో సికిల్ సెల్ అనీమియాను విజ యవంతంగా నయం చేసిన మొట్టమొదటి కేసుగా వివరించారు. శస్త్ర చికిత్సలో డాక్టర్ రాజేష్ రెడ్డితో పాటు వైద్యుల బృందం డా. ప్రదీప్ వెంట్రపతి, డా.సుమన్దాస్, డా. వేణి ప్రసన్న గేదల, డా.రహీం, నర్సింగ్ స్టాఫ్ పాల్గొన్నారు.

## సూర్య కథనానికి స్పందన

**-అనుమతుల్లేని వ్యాపారాలపై డీపీఓ సీరియస్**
**-గృహాల్లో వ్యాపారాలు చేస్తే అనుమతులు తప్పనిసరి**
**-నోటీసులు జారి చేసిన పంచాయతీ ఈఓ**



**అనకాపల్లి, జూలై 3, మేజర్‌న్యూస్:** జిల్లాలోని పంచాయతీ కేంద్రాల్లో రెసిడెన్షియల్ అనుమతులు తీసుకొని వ్యాపారాలు నిర్వహిస్తున్న ఉదంతం పై ' పంచాయతీ ఆదాయానికి భారీగా గండి ' శీర్షికన నేటి దిన పత్రిక సూర్య లో బుధవారం ప్రచురితం అయినా కథనానికి జిల్లా పంచాయతీ అధికారిణి రఘుపతుల శిరీష రాణి స్పందించారు. జిల్లాలోని పంచాయతీల పరిధిలోని అనుమతులు లేని వ్యాపార, వాణిజ్య సముదాయాలను గుర్తించి నోటీసులు జారీ చేయాలని, సరియైన అనుమతులు తీసుకొని వాణిజ్య సముదాయాలు, భావనాలను వెంటనే తొలగించాలని ఆదేశించారు. ఈ మేరకు తుమ్మపాల మేజర్ పంచాయతీ ఈఓ ఈశ్వరరావు సదరు వాణిజ్య భవనాలను సందర్శించి గతంలో ఇక్కడ పనిచేసిన కార్యదర్శులు పట్టించుకోకపోవడం వలనే ఇలా జరిగిందని గమనించి సదరు నిర్వాహకులకు నోటీసులు జారీ చేసారు. ఈ కార్యక్రమంలో పంచాయతీ సిబ్బంది పాల్గొన్నారు.

### నగరంలో ర్యాలీ నిర్వహించిన
## మోటార్ సైకిల్ మెకానిక్‌లు



**విశాఖపట్నం, జూలై 3, మేజర్‌న్యూస్:** రాష్ట్ర స్కూటర్, మోటార్ సైకిల్ మెకానికల్ దినోత్సవం సందర్భంగా వైజాగ్ స్కూటర్, మోటార్ సైకిల్ మెకానికల్ వెల్ఫేర్ అసోసియేషన్ ఆధ్వర్యంలో నగరంలో ర్యాలీ నిర్వహించారు. అసోసియేషన్ అధ్యక్షులు బింగి రాజురెడ్డి, కమిటీ సభ్యుల అధ్యర్యంలో కాన్వెంట్ జంక్షన్ లో ఉన్న యూనియన్ ఆఫీస్ దగ్గర నుంచి రైల్వే స్టేషన్ రోడ్, ఎల్ఐసి రోడ్ మీదుగా జీవీఎంసీ గాంధీ విగ్రహం వరకు బైక్ ర్యాలీ చేశారు. గాంధీ విగ్రహం వద్ద మెకానిక్స్, మెకానిక్స్ జిందాబాద్, మెకానిక్స్ వర్ధిల్లాలి అని నినాదాలు చేశారు. అనంతరం అక్కడ నుండి సంపత్ వినాయక టెంపుల్ రోడ్, సిరిపురం మీదుగా శివాజీపాలెం దగ్గర ఉన్న విశాఖ దక్షిణ నియోజకవర్గం ఎమ్మెల్యే వంశీ కృష్ణ శ్రీనివాస్ యాదవ్ క్యాంపు కార్యాలయానికి వెళ్లారు

ఈ సందర్భంగా రాజు రెడ్డి మాట్లాడుతూ రాష్ట్ర వ్యాప్తంగా ప్రతి ఏటా జులై మూడో తేదీన స్కూటర్, మోటార్ సైకిల్ మెకానికల్ దినోత్సవం జరుపుకుంటామన్నారు. పలు సేవా కార్యక్రమాలు చేయడం జరుగుతుందన్నారు. ఈ కార్యక్రమంలో అసోసియేషన్ సభ్యులు శ్రీనివాస్ రెడ్డి, కృష్ణ, నర్సింగ్, వాసు, ఐ.శ్రీను, డి.శ్రీను, అలీ, అప్పల రాజు, శ్రీను, తేజ, రవణ, త్రినాథ్, స్వామి, నాగరాజు, సత్యన్నారాయణ, సారథి, తదితరులు పాల్గొన్నారు.

## 7న విజయనగరం జిల్లా ఓపెన్ చెస్ టోర్నమెంట్

**విశాఖపట్నం, జూలై 3, మేజర్‌న్యూస్:** ది విజయనగరం చదరంగం అసోసియేషన్ వారి ఆధ్వర్యంలో ఈ నెల 7వ తేదీ ఆదివారం నాడు విజయనగరం జిల్లా ఓపెన్ చెస్ టోర్నమెంట్ నిర్వహించనున్నామని టోర్నమెంట్ కమిటీ సభ్యులు ఎన్ బంగారు బాబు పేర్కొన్నారు .ఈరోజు ఉదయం టోర్నమెంట్ కు సంబంధించి ఆహ్వాన ప్రతులను జిల్లా ఒలింపిక్ అసోసియేషన్ కార్యదర్శి సిహెచ్ వేణుగోపాల్ తో కలిసి ఆవిష్కరించి మాట్లాడుతూ .పోటీలో పాల్గొనేందుకు ఎటువంటి ఎంట్రీ ఫీజు లేదని తెలియజేశారు .ఏడో తేదీ ఉదయం 9 గంటలకు ఉడా కాలనీ బంగారమ్మ గుడి దగ్గరలో గల ఎన్ ఎస్ ఆర్ ఫంక్షన్ హాల్ లో టోర్నమెంట్ నిర్వహిస్తున్నామని అన్నారు . ప్రథమ ద్వితీయ తృతీయ బహుమతులతో పాటు 0-7,-0-9, 0-11,0-13, 0-15,0-17,0-19 వయస్సు గల గ్రూపులలో ప్రథమ ద్వితీయ స్థానాలు సాధించిన వారికి బహుమతులు ఉంటాయని అన్నారు పూర్తి వివరాల కోసం 9100469919 నెంబర్ (టి సన్నీ మాస్టర్ ) కు సంప్రదించాలని కోరారు. ఈ కార్యక్రమంలో టోర్నమెంట్ కమిటీ సభ్యులు ఈపు విజయ్ కుమార్ , ,సముద్రాల గురు ప్రసాద్ , ఎస్ వి ఎస్ రామకృష్ణ ,ఆర్ వి తిరుపతిరావు తదితరులు పాల్గొన్నారు.పోటీలలో పాల్గొనే క్రీడాకారులకు ఉచిత భోజన సదుపాయం ఏర్పాటు చేసినట్లు పేర్కొన్నారు

## భీమిలి డైట్‌లో అంతర్జాతీయ ప్లాస్టిక్ బ్యాగుల రహిత దినోత్సవం




**భీమునిపట్నం, జూలై 03, మేజర్‌న్యూస్:** ఆధునిక నాగరిక ప్రపంచంలో ప్లాస్టిక్ ఆవిష్కరణ మానవజీవితాన్ని ఎంతో సౌకర్యవంతంగా మార్చడం చేత గతంలో వాడిన లోహ పాత్రలు, చెక్క ఫర్నీచర్ స్థానంలో ప్లాస్టిక్ వస్తువులు వచ్చి చేరి చివరకు అది మానవాళికి ముప్పు కలిగించే వాతావరణ కాలుష్యం కలిగించిందని జిల్లా విద్యా శిక్షణ సంస్థ, భీమునిపట్నం ప్రిన్సిపాల్ ఎం. జ్యోతి కుమారి అన్నారు. డైట్లో బుధవారం అంతర్జాతీయ ప్లాస్టిక్ బ్యాగుల రహిత దినోత్సవాన్ని నిర్వహించారు ఈ సందర్భంగా అధ్యాపకుడు పర్యావరణ కార్యకర్త గొట్టేటి రవి మాట్లాడుతూ అంతర్జాతీయ ప్లాస్టిక్ బ్యాగ్ రహిత దినోత్సవం ఆహార ప్యాకేజింగ్ లేదా కిరాణా సామాగ్రి కొనుగోలు కోసం 'యూజ్ అండ్ త్రో' ప్రయోజనాల కోసం ప్లాస్టిక్ బ్యాగ్‌లను ఉపయోగించడాన్ని నివారించడం లక్ష్యంగా నిర్వహుస్తున్నామని, ప్రతి సంవత్సరం జూలై 3న ప్రపంచవ్యాప్తంగా ఈ దినోత్సవాన్ని పాటిస్తారని, దీనిని మొదటిసారిగా 2009లో పర్యావరణవేత్తల సమిష్టి జీరో వేస్ట్ యూరోప్ గా జరిపారన్నారు. ప్రకారం ఏటా ప్రపంచంలో 5 ట్రిలియన్ ప్లాస్టిక్ బ్యాగులు వాడు తున్నారని, అంటే సెకండ్ కు 1,60,000 బ్యాగులని, ఈ బ్యాగులన్నింటిని ఒక చోట కుప్ప పోస్తే దక్షిణ భారతదేశమంత భూభాగాన్ని ఆక్రమిస్తాయని అన్నారు. అందుచేత క్యారీ బ్యాగుల వాడకాన్ని విడనాడాలని, మన పూర్వికుల లాంటి ప్రత్యామ్నాయ పద్ధతులను అలవాటు చేసుకోవాలని ఉద్బోధించారు. లేకుంటే భవిష్యతరాలకు ప్రకృతి మిగలదని అన్నారు. ఈ సందర్భంగా చాత్రోపాధ్యాయులు ప్లాస్టిక్ సంచులు వీడండి - గుడ్డ సంచులు వాడండి నినాదాలతో ర్యాలీ నిర్వహించారు. కార్యక్రమంలో సీనియర్ధ్యాపకులు ఎల్. సుధాకర్, జి జి ఎస్ నాగేశ్వరరావు జి. మాధవి, ఎస్. త్రినాధ రావు తదితరులు పాల్గొన్నారు.

## జగన్నాథ స్వామి రథయాత్ర, దశావతార దర్శనానికి ఏర్పాట్లు

**చోడవరం, జులై 3, మేజర్‌న్యూస్:** చోడవరం పట్టణంలో గల పురాతన దేవాలయం కేశవస్వామి ఆలయంలో జగన్నాథ స్వామి రథయాత్ర, దశ అవతార దర్శనానికి ఏర్పాట్లు చేస్తున్నారు. ఈనెల 5,6వ తేదీ శుక్ర, శనివారం కేశవ స్వామి దేవాలయంలో జగన్నాథ స్వామి వారి పున ప్రతిష్ఠ నిర్వహించ నున్నారు. 7 వతేదీ ఆదివారం సాయంత్రం నాలుగు గంటలకు బలబద్ర, సుభద్ర సమేత జగన్నాథ స్వామి వారి రథోత్సవం ప్రారంభమవుతుంది. ఇంద్రజొమ్మనం ప్రవేశం అనంతరం స్వామి దశావతార ఉత్సవం ప్రారంభమవుతుంది. 8వ తేదీ సోమవా రం మత్స్య , 9వ తేదీ మంగళవారం కూర్మా, 10వ తేదీ బుధవారం వరాహ, 11వ తేదీ గురువారం నరసింహా, 12వ తేదీ శుక్రవారం వామన, 13వ తేదీ శనివారం పరశురామా, 14వ తేదీ ఆదివారం రామ, 15వ తేదీ సోమవారం శ్రీకృష్ణ, 16వ తేదీ మంగళవారం శ్రీ వెంకటేశ్వర, 17వ తేదీ బుధవారం శయన ఏకాదశి శేష పాన్పు అవతారం లో జగన్నాథ స్వామి వారు వివిధ రూపాలలో భక్తులకు దర్శనం ఇవ్వనున్నారు. 18వ తేదీ గురువారం మారు రథయాత్ర ప్రారంభమవుతుంది. ఉత్సవాలలో భాగంగా ప్రతిరోజు స్వామివారికి విశేష పూజలు,



అర్చనలు జరపనున్నారు. దేవాదాయ శాఖ ప్రోత్సాహంతో జరిగే ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా స్థానిక ఎమ్మెల్యే కె ఎస్ ఎన్ ఎస్ ఎన్ రాజు పాల్గొంటున్నారు. అను వంశిక ధర్మకర్త పూసపాటి అశోక్ గజపతిరాజు, కార్యనిర్వహణ అధికారి ఎస్. వి. వి సత్యనారాయణమూర్తి ఆధ్వర్యంలో నిర్వహించనున్నారు.

## ప్రతి ఒక్కరు రోడ్డు నియమాలను తప్పక పాటించాలి

### ట్రాఫిక్ ఇన్స్పెక్టర్ పైడపు నాయుడు



**అనకాపల్లి, జూలై 3, మేజర్‌న్యూస్:** జిల్లా లోని ప్రతి ఒక్కరు రోడ్డు భద్రత నియమాలను తప్పక పాటించాలని లేదా భారీ జరిమానాలు ఎదుర్కోవాల్సి ఉంటుందని అనకాపల్లి ట్రాఫిక్ ఇన్స్పెక్టర్ పైడపు నాయుడు అన్నారు. మద్యం తాగి వాహనాలు నడిపిన 28 మందికి రూ.10,000/- చొప్పున రూ.2,80,000/- జరిమానాను అనకాపల్లి 13వ ఎం.ఎం. కోర్ట్ బుధవారం విధించారని అన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ జిల్లా ఎస్పీ కె.వి.మురళీకృష్ణ ఆదేశాల మేరకు అనకాపల్లి సబ్-డివిజన్ డీఎస్పీ ఎస్.అప్పలరాజు సూచనల మేరకు వాహన తనిఖీలు చేస్తున్న సమయంలో మద్యం సేవించి వాహనాలు నడుపుతూ 28 మంది పట్టుబడ్డారని, వీరిని అనకాపల్లి 13వ ఎం.ఎం కోర్టులో ప్రవేశపెట్టగా జడ్జ్ బి.వి.విజయలక్ష్మి వాహనదారులకు ఒక్కొక్కరికి రూ.10,000/- చొప్పున మొత్తం రూ.2,80,000/- జరిమానా విధించారన్నారు.. అలాగే అనకాపల్లి పట్టణ పరిధిలో ట్రాఫిక్ నిబంధనలు ఉల్లంఘించి ట్రిపుల్ రైడింగ్, సెల్ఫోన్ డ్రైవింగ్, ద్విచక్ర వాహనదారుల పై 21 కేసు నమోదు చేసి, రూ.9,335/- జరిమానా అనకాపల్లి ట్రాఫిక్ పోలీసులు విధించారు. రోడ్డు భద్రత నియమాలను పాటించడం ప్రతి ఒక్కరి బాధ్యతని, మద్యం తాగి వాహనం నడపడం అత్యంత ప్రమాదకరం, ఇది మీ ప్రాణాలకు, ఇతరుల ప్రాణాలకు ప్రమాదం కలిగిస్తుందని కౌన్సిలింగ్ చేశారు. మద్యం సేవించిన వ్యక్తి డ్రైవింగ్ చేయడం పై సెక్షన్ 185 క్రింద మొదటి సారి నేరం చేస్తే రూ. 10,000/- జరిమానా, లేదా 6 నెలల జైలు శిక్ష, లేదా రెండును విధించవచ్చునని అన్నారు. రెండవ సారి నేరం చేస్తే రూ.15,000/- లేదా 3 సం.ల జైలు శిక్ష, లేదా రెండును విధించవచ్చునని కావున వాహనం నడిపే సమయంలో వాహనదారులు రోడ్డు భద్రతా, రహదారి నిబంధనలు తప్పక పాటించి ప్రమాదాలు, జరిమానాలు, శిక్షలకు గురి కాకుండా ఉండాలని ఇన్స్పెక్టర్ కోరారు.

## కోవిడ్ సమయంలో జర్నలిస్టులకు రద్దు చేసిన రైల్వే రాయితీ పాసులను పునరుద్ధరించాలి

### కేంద్ర రైల్వే శాఖ మంత్రి అశ్విని వైష్ణవిని అభ్యర్థించిన కలిశెట్టి



**అనకాపల్లి ప్రతినిధి, జూన్ 3, మేజర్‌న్యూస్:** కోవిడ్ మహమ్మారి వ్యాప్తి చెందిన సమయంలో జర్న లిస్టులకు తాత్కాలికం గా రద్దు చేసిన రైల్వే రాయితీ పాసులను పునరుద్ధరిం చాలని రైల్ టికెట్ చార్జీల లో రాయితీని పెంచాలని అలాగే శారీరిక, మానసిక వికలాంగులకు రాయితీని అందించే సౌకర్యాలను పెంచడం తోపాటు దీనికి సంబంధించి రాష్ట్ర ప్రభుత్వం జారీ చేసిన వికలాంగ ధ్రువీకరణ పత్రాలను ఆమోదించాలని కోరుతూ కేంద్ర రైల్వే శాఖ మంత్రి అశ్విని వైష్ణవ్ కి ఆంధ్రప్రదేశ్ లోని విజయనగరం ఎంపీ కలిశెట్టి అప్పలనాయుడు అభ్యర్థించారు. బుధవారం ఇవే అంశాలకు సంబంధించి రైల్వే శాఖ మంత్రి అశ్విని వైష్ణవి కి అప్పలనాయుడు వినతిపత్రం అందజేశారు. ముఖ్యంగా ప్రభుత్వ ప్రాయోజిత కార్యక్రమాలు మరియు ఇంటర్వ్యూలు సమాజ శ్రేయస్సు పట్ల వారికి ఉన్న ఆసక్తి, అంకితభావం మరియు నిబద్ధత కారణంగా వారు తమ సొంత డబ్బును ఖర్చుల కోసం ఉపయోగిస్తున్నారని అన్నారు. దయచేసి..

ఇక నుంచి గుర్తింపు పొందిన జర్నలిస్టులు సమాజ శ్రేయస్సు కోసం అందిస్తున్న వారి సేవలను పరిగణలోకి తీసుకొని, సంబంధిత జర్నలిస్టులందరికీ రాయితీ పాసులను పున ప్రారంభించాలని రైల్వే శాఖ మంత్రి అశ్విని వైష్ణవ్ ని కోరారు. జర్నలిస్టుల తరపున రాయితీ పాసుల కోసం రైల్వే మంత్రిని అభ్యర్థించిన పార్లమెంట్ సభ్యులు అప్పలనాయుడును పలువురు జర్నలిస్టులు తమ సమస్యలపై స్పందించినందుకు అభినందిస్తున్నారు.

# పౌరాణిక పద్య నాటకం నిలవాలి

**- ప్రేక్షక దేవుల్లె కాపాడాలి**
**- రేపటి తరానికి బహుమతిగా ఇవ్వాలి**
**- లీడర్ పత్రిక సంపాదకులు వి వి రమణ మూరి**

**విశాఖపట్నం, జూలై 3, మేజర్‌న్యూస్:** పౌరాణిక పద్య నాటకాన్ని ప్రేక్షక దేవుళ్లె ఆదరించి కాపాడాలని లీడర్ పత్రిక సంపాదకులు వివి రమణ మూర్తి పేర్కొన్నారు. మన సంస్కృతి పురోగతికి సంరక్షణకు దోహదపడే ఈ విధానం రేపటి తరానికి అందివ్వడం ద్వారా కాపాడుకోవాలన్నారు. సురభి నాటక కుటుంబీకుల కళా నైపుణ్యం అద్వితీయమని ఆయన కొనియాడారు. బుధవారం శ్రీ భానోదయ నాట్య మండలి ( సురభి) హైదరాబాద్ సభ్యులు సురభి 140వ వార్షికోత్సవం సందర్భంగా విశాఖపట్నం కళాభారతి ప్రాంగణంలో జై పాతాళ భైరవి నాటకం ప్రదర్శించింది. రంగశాయి నాటక సంఘం బాదంగీర్ సాయి కళా భారతి సహకారంతో రంగశాయి మీడియా ద్వారా ఏర్పాటు చేసిన సురభి కుటుంబీకుల ఈ నాటక ప్రదర్శన సభా కార్యక్రమం లో ముఖ్య అతిథిగా పాల్గొన్న వివి రమణ మూర్తి మాట్లాడుతూ నాటక రంగం పరిరక్షణలో బాదంగీర్ సాయి ప్రయత్నం నిత్య ఆదర్శనీయం అన్నారు. పౌరాణిక పద్య నాటకం పూర్తిగా మన సంస్కృతి అన్నారు. పదిలంగా కాపాడుకుంటేనే రేపటి తరానికి అపురూప సంపదగా నిలుస్తుంది అన్నారు. ఈ ప్రదర్శనలలో ఎన్ ఎన్ ఆర్ సమర్థనిర్వహణ హర్షణీయం ప్రశంస నీయం అని రమణ మూర్తి కొనియాడారు. ప్రియ అతిథి లుగా మల్లెల రాజేంద్రప్రసాద్, మరపట్ల భాస్కరరావు, పి సి హెచ్ నాయుడు, అక్కునాయుడు, విధివిలాసం ప్రభాకర రావు, క్యాలు జనార్ధన్, అజయ్ శర్మ, నాంచారయ్య, రవి బ్రహ్మ పాల్గొన్నారు, కార్యక్రమంలో కళాభారతి అధ్యక్షుడు ఎం ఎస్ ఎన్ రాజు, కళా ఆసుపత్రి డాక్టర్ పివి రమణ మూర్తి కార్యక్రమంలో పాల్గొన్నారు. డాక్టర్ పివి రమణమూర్తి మాట్లాడుతూ విశాఖ ప్రేక్షకులు అదృష్టవంతులు అన్నారు. బాదంగీర్ సాయి చొరవతో కళాభారతి యాజమాన్యం సౌజన్యంతో సురభి నాటక అద్వితీయ సంపద చూసే భాగ్యం విశాఖ వాసులకు కలుగుతుందని అన్నారు. ఎప్పటికీ వీరి ఋణం తీర్చుకో లేనిదని అన్నారు. సురభి కుటుంబీకుల అనుబంధంతో బాదంగీర్ సాయి ఈ ప్రదర్శనలు ఏర్పాటు చేయగలిగానన్నారు. కళాభారతి యాజమాన్యం ప్రేక్షక దేవుళ్ళ ప్రోద్బలం ముందుకు నడిపిస్తుందన్నారు. మాస్టర్ ఆఫ్ షర్మని గా నాగనబోయిన నాగేశ్వర రావు ( ఎన్ ఎన్ ఆర్ ) వ్యవహరించారు.





**జై పాతాళ భైరవి కథాంశం :**

రాముడు, ఒక తోటమాలి కొడుకు. ఉజ్జయిని రాజ్య యువరాణి ఇందుమతిని ప్రేమిస్తాడు. ఉజ్జయిని రాజు వారి ప్రేమను తిరస్కరించాడు, కానీ రాముడు చాలా డబ్బు సంపాదిస్తే, అతను తన కుమార్తెను వివాహం చేసుకోవచ్చని ఒక ఎంపికను ఇస్తాడు. నేపాల మాంత్రిక అనే మాంత్రికుడికి దుష్ట శక్తులను సంపాదించడానికి దుష్టశక్తులకు బలి ఇవ్వడానికి మంచి స్వభావం గల, ధైర్యంగల యువకుడు అవసరం. మాంత్రికుడు తోట రాముడి గురించి తెలుసుకుని, తోట రాముడు యువరాణిని వివాహం చేసుకోవడానికి కావలసిన సంపదను వాగ్దానం చేసి అతనిని తీసుకువస్తాడు. ప్రార్థనలకు ముందు తోట రాముడు మంత్రగాడి కుట్ర గురించి తెలుసుకుంటాడు. తోట రాముడు మంత్రగాడిని తెలివిగా చంపాడు. ఆ విధంగా తోట రాముడు దుష్ట దేవత పాతాల భైరవి నుండి మంత్ర శక్తులకు మూలమైన విగ్రహాన్ని పొందుతాడు. తోట రాముడు ఉజ్జయినికి తిరిగి వస్తాడు. విగ్రహం సహాయంతో అతను సంపాదించిన సంపదతో యువరాణి ఇందుమతిని వివాహం చేసుకోవాలని అనుకున్నాడు. ఇంతలో, మంత్రగాడి శిష్యుడు సంజీవని అనే మాంత్రిక మొక్క సహాయంతో మాంత్రికుడికి ప్రాణాలతో తిరిగి రావడానికి సహాయం చేస్తాడు. మాంత్రికుడు తన ఉపాయాలతో దుష్ట ఆత్మ యొక్క విగ్రహాన్ని పొంది, యువరాణితో పాటు తోట రాముడి సంపదను తీసుకువెళతాడు. తోట రాముడు, తన ధైర్యం నైతిక బలంతో మాంత్రికుడిని చంపి, యువరాణి ఇందుమతిని తిరిగి అందర్నీ సంతోషంగా తీసుకువస్తాడు. మంచితనం, నైతికతలే నిజమైన శక్తులని తోట రాముడు నేర్చుకుని ప్రపంచానికితెలియజేశాడు.

**జై పాతాళ భైరవి పాత్రలు - పాత్రధారులు**

తోట రాముడు : మధుసూదన్ రావు, ఇందుమతి : సాయి సంతోషి, పాతాళ భైరవి : హరిణి, అంజి : నాగబాబు, నళిని : ప్రసూన, మాంత్రికుడు : మోహన్ కృష్ణ, శాంతమ్మ : పుష్పలత, డింగరి : ధర్మేంద్ర, రాజు : జయరాం రాణి : లతా మంగేష్కేర్, మకరి : శ్రీదేవి, ఉపాసన శక్తి : ఉషారాణి, కథకులు : భానుజ, టెన్ని, హాసిని, గడగోయిలు - సన్నీ, బన్నీ, యోగేష్, పండు, బక బెక : వినోద్, పండు, చెలి కత్తెలు : టెన్ని, హాసిని, శ్రీదేవి, ఉషా, వీణ, సులోచన, జ్యోతి, కుమారి. శివజ్యోతి, వగలాయి : రవళి, పురపౌరుల : డేవిడ్ రాజు, ఇమంది ఈశ్వర రావు,

### కిడ్నీ సమస్యతో బాధపడుతున్న
## బాలునికి ఆర్థిక సాయం



**తగరపువలస, జూలై 3, మేజర్‌న్యూస్:** జీవీఎంసీ 1వ వార్డు తగరపువలస బంగ్లామెట్ట్ లో నివాసం వున్న ఒక కుటుంబానికి కిడ్నీ సమస్య తో బాధపడుతున్న బాలునికి మొన్న జరిగిన సార్వత్రిక ఎన్నికలలో ఇండిపెండెంట్ అభ్యర్థిగా పోటీ చేసిన నాగోతి నాగమణి ఆర్థిక సాయం చేశారు. ఈ కార్యక్రమం లో టి. డి. పి. 1వ వార్డు అధ్యక్షులు తమ్మిన సూరిబాబు తదితరులు పాల్గొన్నారు.

## కంచరపాలెంలో ఘోర రోడ్డు ప్రమాదం
### ఒకరు మృతి




**మర్రిపాలెం, జులై 3, మేజర్‌న్యూస్:** విశాఖలోని కంచరపాలెం జాతీయ రహదారిపై ఘోర రోడ్డు ప్రమాదం జరిగింది. ద్విచక్ర వాహనం డివైడర్ ను ఢీకొనడంతో ఈ ప్రమాదం జరిగింది. ద్విచక్ర వాహనం పై వెళ్తున్న తండ్రి, కొడుకుల్లో తండ్రి మృతి చెందగా కొడుకు గాయాలతో బయటపడ్డాడు. పోలీసులు సంఘటన స్థలానికి చేరుకొని కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టారు.

## పార్టీ బలోపేతానికి కృషి చేయాలి



**ఆరిలోవ, జూలై 3, మేజర్‌న్యూస్:** జీవీఎంసీ, 13వ వార్డు పరిధి ఆరిలోవ లాస్ట్ బస్ స్టాప్ వద్దగల క్రిస్టియన్ కమ్యూనిటీ హాల్ లో విశాఖ తూర్పు శాసన సభ్యులు వెలగపూడి రామకృష్ణ బాబు ఆదేశాల మేరకు 13వ వార్డు అధ్యక్షులు పాత్రకొండ ధర్మారావు ఆధ్వర్యంలో 12వ వార్డు తెలుగుదేశం పార్టీ ఇంచార్జ్ ఒమ్మి అప్పలరాజు ముఖ్యఅతిథిగా 13వ వార్డు నాయకులు, కార్యకర్తలతో సమన్వయ సమావేశం ఏర్పాటు చేశారు . కార్యక్రమంలో ఇతర పార్టీ ల నుండి తెలుగుదేశం పార్టీ లోకి చేరికైనా నాయకులు, కార్యకర్తలు నాయకులతో సమన్వయం చేసి కూటమి గా ఏర్పడి పార్టీని అధికారంలో రావడానికి కృషి చేసాం. అదే విధంగా మనమందరం కలిసి ఒకేమాట మీద ఉండి కలసి పని చేసుకొంటూ వార్డులో ప్రజలందరికీ రావలసిన సంక్షేమ పథకాలను అర్హులైన వారి కి అందిస్తూ పార్టీని అభివృద్ధి దిశగా నడిపించాలని తెలుగుదేశం, జనసేన, బీజేపీ పార్టీ నాయకులు తీర్మానం చేశారు. ఈ కార్యక్రమంలో వార్డు ప్రధాన కార్యదర్శి యల్లమిల్లి సురేష్ , క్లస్టర్-1 ఇంచార్జ్ తురకపూడి బాలస్వామి , మహిళా అధ్యక్షురాలు మజ్జి రమణి , వార్డు బీసీ సెల్ అధ్యక్షులు వడిసెల శ్రీను , తూర్పు నియోజకవర్గం ఎస్సీ సెల్ అధ్యక్షులు పట్టా నూకరాజు, నాయకులు, కార్యకర్తలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

### విద్యుత్ సౌకర్యం కోసం
## ఆదివాసీల వినూత్న నిరసన
### 2 కి.మీ మేర కాగడాలతో ర్యాలీ



**విశాఖపట్నం, జూలై 3, మేజర్‌న్యూస్:** అంధకారంలో మగ్గిపోతున్న తమకు వెలుగులు ప్రసాదించాలని కోరుతూ ఆదివాసీలు వినూత్న రీతిలో నిరసనకు దిగారు. తమ గ్రామాలకు విద్యుత్ సౌకర్యం కల్పించాలని డిమాండ్ చేస్తూ గ్రామస్తులు, విద్యార్థులు 2కి.మీ మేర కాగడాలతో ర్యాలీ నిర్వహించారు. అల్లూరి జిల్లా అనంతగిరి మండలం రొంపిల్లి పరిధిలోని బూరిగ, చిన్నకోనిల గ్రామాల్లో 210 మంది కొండ దొర తెగకు చెందిన ఆదివాసీలు నివసిస్తున్నారు. స్వాతంత్ర్యం వచ్చి 75ఏళ్లు దాటుతున్నా వారింకా చీకట్లోనే ఉంటున్నారు. రాత్రి వేళల్లో నేటికీ కాగడాల వెలుగులోనే భోజనాలు చేస్తున్నారు. ఇటీవల ఈ ప్రాంతంలో పెద్దపులి ఒకటి సంచరించడంతో వారి గుండెల్లో రైళ్లు పరిగెడుతున్నాయి. కొన్ని ఆవుల్ని కూడా పులి చంపేసినా అటవీ అధికారులు కనీసం పరిహారం చెల్లింపునకు కూడా ముందుకు రాలేదు. రాయపాడు గ్రామంలో మంచం మీద నిద్రిస్తున్న ఈశ్వరరావు అనే వ్యక్తిని పాము కరిస్తే ఆయన్ను హుటాహుటిన విజయనగరంలోని ప్రభుత్వాస్పత్రికి తరలించాల్సి వచ్చింది. అదృష్టం బావుండి ఆయన బతికి బట్టకట్టగలిగారు. మరోవైపు ఇక్కడ చీకటి పడగానే దోమలు విజృంభిస్తున్నాయి. దోమ కాటు కారణంగా ఇక్కడి వారు చికిత్స నిమిత్తం ఎస్‌కోట ఆస్పత్రికి వెళ్లాల్సి వస్తోంది.

**నీళ్లకూ ఇక్కట్లే**

విద్యుత్ సౌకర్యం లేక అల్లాడిపోతున్న గిరిజనులకు అక్కడ మంచినీరు గగనమే. చలమల్లోని నీరే గతి. గ్రామీణ మంచి నీటి వ్యవస్థ అధికారుల్ని సంప్రదిస్తే విద్యుత్ సౌకర్యం ఉంటే తాము తాగు నీటి సరఫరాపై దృష్టి సారిస్తామని చెప్పేశారు. అధికార యంత్రాంగం తమ గ్రామాల్లో ఒక్కరోజైనా బస చేస్తే తమ కష్టాలు తెలుస్తాయని గిరిజనులు కన్నీటి పర్యంతమవుతున్నారు. ఇటీవల విద్యుత్ స్తంభాలు సమకూరాయి. అయితే బొడ్డవలస నుంచి తమ గ్రామానికి సుమారు 13.కి.మీ దూరం ఉంటుంది. 3కి.మీ మేరకే అవి సరిపోతాయని, మిగతా స్తంభాలెప్పుడిస్తారో తెలియదని సిబ్బందే చెబుతున్నారు. రెండిరతోనే మీకు విద్యుత్ సరఫరా వచ్చేస్తుందని చెబుతున్నా ఇప్పటికీ నెరవేరలేదు. ఏపీలోని కొత్త ప్రభుత్వ హయాంలోనైనా తమకు గ్రామాలకు విద్యుత్ సౌకర్యం కల్పించాలని, లేదంటే కాగడాలతో కలెక్టరేట్ వద్ద ఆందోళనకు దిగుతామని హెచ్చరిస్తున్నారు. నిరసన వ్యక్తం చేసిన వారిలో బూరుగకు చెందిన గాలిపత్తి రాములమ్మ, చిన్నకోనిలకు చెందిన కొనపర్తి కొత్తమ్మ, 10వ వార్డు సభ్యుడు సోమల అప్పలరాజు, కొనపర్తి. సింహాచలం, బూరిగ పెంటయ్య, గ్రామానికి చెందిన విద్యార్థులు పాల్గొన్నారు. అంతేకాకుండా తమ గ్రామాలకు బస్సు సౌకర్యం కల్పించాలని కూడా వారంతా కోరుకుంటున్నారు.

# అందరి సహకారంతో గ్రామ పంచాయతీ అభివృద్ధి

### -ఎంపీపీ ఉరిటి రామారావు వెల్లడి
### -మరుపెంటలో గ్రామపంచాయతీ గ్రామసభ నిర్వహణ



**గరుగుబిల్లి, జూలై 3, మేజర్‌న్యూస్:** గ్రామపంచాయతీని పూర్తిస్థాయిలో అభివృద్ధి చేసేందుకు అవసరమైన ప్రణాళికలను తయారు చేయాలని మండ లపరిషత్ అధ్యక్షులు ఉరిటి రామారావు అన్నారు. మండల పరిధిలోని మరు పెంట గ్రామ పంచాయతీకి సంబంధించిన గ్రామసభను బుధవారం సర్పం చ్ ఉరిటి నిర్మల అధ్యక్షతన నిర్వ హించారు. ఈగ్రామసభకు ముఖ్య అతిథిగా హాజరైన ఎంపీపీ రామారావు మాట్లాడారు. అందరి ఆమోదముతో గ్రామాభి వృద్ధికి అవసరమైన ప్రణాళికలను తయారు చేయడం జరుగుతుందని పేర్కొ న్నారు. గ్రామ పంచాయతీలో సమస్యలను పూర్తిస్థాయిలో పరిష్కరించేందుకు కృషి చేయడం జరుగుతుందని పేర్కొన్నారు. గ్రామపంచాయతీ సర్పంచ్ ఉరిటి నిర్మల మాట్లాడుతూ గ్రామ పంచాయతీలో పూర్తిస్థాయిలో పారిశుధ్యం మెరుగు పరిచేందుకు అవసరమైన చర్యలు చేపడు తున్నామన్నారు. ఈకార్యక్ర మంలో గ్రామపెద్దలు కండేన బలరాం నాయుడు, అక్కేన రామక్రిష్ణ, గులిపల్లి రామారావు, గ్రామ సచివాలయ సిబ్బంది గంట జనార్ధనరావు, రెడ్డి కుంతి పాల్గొన్నారు.

# విద్యార్థులకు స్కూల్ యూనిఫార్మ్స్ పుస్తకాలు పంపిణీ



**పాయకరావుపేట, జూలై 3, మేజర్‌న్యూస్:** పాయకరావుపేట మండలం పాల్మాన్ పేట, రాజయ్యపేట ప్రభుత్వ పాఠశాలలోని విద్యార్థులకు స్కూల్ యూనిఫాంలు, పుస్తకాలు పంపిణీ చేశారు. పాల్మాన్ పేట ప్రభుత్వ పాఠశాలలో హిందీ,లెక్కలు టీచర్ లేకపోవడంతో సమస్యను హెూం మంత్రి అనిత దృష్టికి తీసుకెళ్లి పరిష్కరిస్తామని కూటమి నాయకులు తెలిపారు. ఈ కార్యక్రమంలో పెదిరెడ్డి నాగ వెంకటరమణ,అశోక్ చక్రవర్తి,పీర్ల గోవింద్ పాఠశాల సిబ్బంది పాల్గొన్నారు.

### ఎంపీడీవో కార్యాలయ ఓఎస్‌గా

# సూర్యప్రభాకర్ నియామకం

### అధికారులకు జాయినింగ్ అందజేసిన సూర్యప్రభాకర్



**గరుగుబిల్లి, జూలై 3, మేజర్‌న్యూస్:** మండల పరిషత్తు అభివృద్ధి కార్యాలయం ఆఫీస్ సబార్డినేట్‌గా డాకోజు సూర్యప్రభాకర్ ఉమ్మడి జిల్లాల జిల్లా పరిషత్తు కార్యాలయం అధికారులు నియమించారు. తోటపల్లి జిల్లా పరిషత్తు ఉన్నత పాఠశాలలో రికార్డు అసిస్టెంట్‌గా పని చేస్తూ అకాల మరణం చెందిన డాకోజు రాఘవేంద్రరావు కుమారుడు సూర్యప్రభాకర్‌ను ఎంపీడీవో కార్యాలయంలో ఆఫీసు సబార్డినేట్‌గా కారుణ్య నియామకము కింద నియామక పత్రమును జిల్లా పరిషత్తు చైర్మన్ మజ్జి శ్రీనివాసరావు (చిన్నశ్రీను) అందజేశారు. ఈమేరకు సూర్య ప్రభాకర్ ఆఫీసు సబార్డినేట్ గా జాయిన్ అవ్వడం జరిగిందని కార్యాలయ ఏవో నాలి అర్జునరావు తెలిపారు.

# అల్లూరి జయంతి సందర్భంగా పాండ్రంగి హైస్కూల్ విద్యార్థులకు బహుమతులు పంపిణీ



**పద్మనాభం, జూలై 3, మేజర్‌న్యూస్:** మండలంలో పాండ్రంగి గ్రామంలో ఉన్న జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల విద్యార్థులకు విప్లవ వీరుడు అల్లూరి జయంతి సందర్భంగా బుధవారం ప్రకృతి ఫౌండేషన్ ఆధ్వర్యంలో ఇల్లిపల్లి శ్రీకాంత్, ఎం.కళ్యాణ నర్సింహరావు సౌజన్యంతో మాజీ ఎంపీపీ డి.గోపిబాబు, గ్రామ నాయకుడు ఆర్.ఎస్.సత్యనారాయణరాజు బహుమతులు అందజేసారు. ఈ విధంగా సుమారు ఇరవై సంవత్సరాల నుండి తాను పాఠశాల పిల్లలకు నోటు పుస్తకాలు, ఆట వస్తువులు అందజేసినట్లు అమలాపురంకి చెందిన శ్రీకాంత్ చెప్పారు. అనంతరం గోపిబాబు మాట్లాడుతూ స్వాతంత్ర్య సమరయోధుడు అల్లూరి సీతారామరాజు బ్రిటిష్ ప్రభుత్వంతో చేసిన పోరాటం పటిమను ఆయన విద్యార్థులకు వివరించారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

### సూర్య దినపత్రికలో వచ్చిన వార్తకి

# స్పందించిన అధికారులు

### ఆగమేగాలపై అల్లూరి జయంతి వేడుకలకు ఏర్పాట్లు



**పద్మనాభం, జూలై 3, మేజర్‌న్యూస్:** విప్లవ వీరుడు అల్లూరి సీతారామరాజు జన్మ స్థలమైన విశాఖపట్నం జిల్లా పద్మనాభం మండలం పాండ్రంగి గ్రామలో అల్లూరి జయంతి వేడుకల ఏర్పాట్లు కానరాలేదని సూర్య దినపత్రికలో వచ్చిన వార్తకు అధికారులు స్పందించి బుధవారం ఆగమేగాలపై ఏర్పాట్లు చేసారు. ఈ సందర్భంగా పర్యాటక శాఖ అధికారులు, స్పెషల్ డిప్యూటీ కలెక్టరు, ఆర్.డి.ఒ.డి.బాస్కరరెడ్డి,తహాశీల్దారు వెంకటరావు,మండల పరిషత్ అధికారులు స్పందించి ఆదరాబాదరగా పాండ్రంగి గ్రామంను సందర్శించి ఉత్సవానికి అవసరమైన ఏర్పాట్లను చేయించారు. అలాగే అల్లూరి జనన గృహానికి సున్నాలు వేయించారు.గ్రామంలో పారిశుధ్య పనులను పరిశీలించారు. అయితే ఈ కార్యక్రమానకి భీమిలి ఎమ్మెల్యే గంటా శ్రీనివాసరావు, జిల్లా కలెక్టర్ ఎం.ఎన్. హరేంధర ప్రసాదు హాజరవుతారని ఆర్.డి.ఒ.బాస్కరరెడ్డి చెప్పారు. అలాగే అల్లూరి పార్కును శుభ్రం చేయించారు.

# గర్భిణీల్లో రక్తహీనత నివారణకు చర్యలు చేపట్టాలి

### -పి హెచ్ సి వైద్యాధికారి డాక్టర్ కె కె సాగర్ వర్మ వెల్లడి
### -కొత్తూరు గ్రామంలో ఫ్యామిలీ డాక్టర్ ప్రోగ్రాం



**గరుగుబిల్లి, జూలై 3, మేజర్‌న్యూస్:** గర్భిణీల్లో రక్తహీనత, హైరిస్క్ సమస్యలు తలెత్తకుండా వైద్య సిబ్బంది కృషి చేయాలని డాక్టర్ కయినీ కరోతు సాగర్ వర్మ సూచిం చారు. మండల పరిధిలోని కొత్తూరు గ్రామంలో గరుగుబిల్లి ప్రాథమిక ఆరోగ్య కేంద్రం ఆధ్వర్యంలో ఫ్యామిలీ డాక్టర్ ప్రోగ్రాంను నిర్వ హించి గర్భిణీలకు అందజేస్తున్న వైద్య సేవలపై డాక్టర్ సాగర్ వర్మ ఆరా తీశారు. మాతాశిశు సంరక్షణ కార్డులో ఆరోగ్య తనిఖీలు, వైద్య పరీక్షల వివరాలు పరిశీలించి నివేదికలు హెచ్చు, తగ్గులు గుర్తించి గర్భిణీల ఆరోగ్యంపై ప్రత్యేక శ్రద్ధ చూపాలన్నారు. గర్భిణీల్లో జ్వర లక్షణాలు గుర్తిస్తే హైరిస్క్ గా పరిగణించి సత్వరమే సమాచారం ఇవ్వా లన్నారు. డీహైడ్రేషన్ కు గురికాకుండా ఎక్కువగా నీరు, ద్రవరూప ఆహారాన్ని తీసు కోవాలని గర్భిణీలకు సూచించారు. పి హెచ్ సి లో సాధారణ ప్రసవాలు జరిగేలా సిబ్బంది చర్యలు చేపట్టాల న్నారు. రక్తహీనత, హైరిస్క్ సమస్యలకు గర్భిణీలు గురికాకుండా ఉండేలా వైద్య, సిబ్బంది కృషి చేయాలన్నారు. అదే విధంగా అంగన్వాడీ కేంద్రాన్ని సందర్శంచి పిల్లల ఆరోగ్యం గురించి అడిగి వారికి అవసరం అయిన మందులను అందజేశారు. ఈకార్య క్రమంలో సూపర్వైజర్స్, రవణమ్మ, చింతాడ ఉదయకుమారి, స్వాతి, సావిత్రి, దుర్గాప్రసాద్, శంకరావు, ఆశ కార్యకర్తలు. ఉన్నారు.

# జగన్ హయాంలో భూములు కేటాయింపులపై ఈడి., సిఐడి దర్యాప్తు చేయాలి

### ఆనందాశ్రమం శ్రీనివాసనంద స్వామి



**భీమునిపట్నం, జూలై 2, మేజర్‌న్యూస్:** రాష్ట్రంలో జగన్ ప్రభుత్వ హయాంలో జరిగిన భూములు పంపకాలపై ఈ. డి., సి. ఐ. డి. చే సమగ్ర దర్యాప్తు జరిపించాలని ఆనందాశ్రమం స్వామి శ్రీనివాస నంద డిమాండ్ చేశారు. ఆయన భీమిలి కొత్తవలస కొండ సర్వే నెంబరు 73 సబ్ డివిజన్ 102/2 లో 7.36సెంట్లు, 103లో ఎ.7.64 సెంట్లు మొత్తం 15 ఎకరాలు స్వరూపానంద స్వామి కి కేటాయించిన స్థలం అక్కడ వుడా పరంగా జరిగిన నిర్మాణ పనులను స్వామి శ్రీనివాసనంద బృందం సమేతంగా పరిశీలించారు. ఈ సందర్భంగా కొండపై విలేకరులతో స్వామి మాట్లాడుతూ జగన్ ప్రభుత్వ హయంలో పర్యావరణ పరిరక్షణకు విఘాతం కలిగించే విధంగా కొండల ధ్వసం చేశారన్నారు. కొత్తవల స కొండపై స్వరూపానంద స్వామి వ్యాపార పరంగా కార్యక్రమాలకు 15 ఎకరాలు కేటాయించడం చట్ట విరుద్ధంగా చెప్పారు.

విచ్చలవిడిగా భూములు కేటాయించడం పర్యావరణం నాశనం చేశారన్నారు. స్వరూపానందకు కేటాయించిన భూములతో రాష్ట్రంలో ఈ విధంగా కేటాయించిన విషయంపై ఎన్. ఎ. డి. ప్రభుత్వం దర్యాప్తు జరిపించి కఠినంగా వ్యవహరించాలన్నారు. స్వరూపానందకు వ్యాపార నిమిత్తం కేటాయించే భూములను రద్దు చేయాలన్నా రు. జనసేన నాయకుడు మూర్తి యాదవ్ మాట్లాడుతూ జగన్ ప్రభుత్వం విశాఖ జిల్లాలో భూకబ్జాలు, భూపంపిణీలపై దర్యాప్తు జరిపించాలన్నారు. స్వరూప నందస్వామి కి కొత్తవలస కొండపై 15 ఎకరాలు వ్యాపార నిమిత్తం కేటాయించడం అన్యాయం అన్నారు. వారు దాఖలు చేసిన అప్లికేషన్లో చాలా వేద పాఠశాలలు నిర్మించామని, అవసరం లేని స్థలాన్ని వ్యాపార పరమైన నిర్మాణా లు నిర్మిస్తామని స్పష్టం చేశారు. రుషికొండ ని ఏవిధంగా ధ్వంసం చేశారో చూసా మన్నారు. పూసపాటిరేగ సేవా ఆశ్రమం నరసింహానంద భారతి, కరుణాకర్ స్వామి, పి. లలిత గాయత్రి మాత, టి. శ్రీరామ్ తదితరులు పాల్గొన్నారు.

# 7న విజయనగరం జిల్లా ఓపెన్ చెస్ టోర్నమెంట్



**విజయనగరం టౌన్, జూలై 3, మేజర్‌న్యూస్:** ది విజయనగరం చదరంగం అసోసియేషన్ వారి ఆధ్వర్యంలో ఈ నెల 7వ తేదీ ఆదివారం నాడు విజయనగరం జిల్లా ఓపెన్ చెస్ టోర్నమెంట్ నిర్వహించనున్నామని టోర్నమెంట్ కమిటీ సభ్యులు ఎన్ బంగారు బాబు పేర్కొన్నారు. ఈరోజు ఉదయం టోర్నమెంట్ కు సంబంధించి ఆహ్వాన ప్రతులను జిల్లా ఒలింపిక్ అసోసియేషన్ కార్యదర్శి సిహెచ్ వేణుగోపాల్ తో కలిసి ఆవిష్కరించి మాట్లాడుతూ పోటీలో పాల్గొనేందుకు ఎటువంటి ఎంట్రీ ఫీజు లేదని తెలియజేశారు. ఏడో తేదీ ఉదయం 9 గంటలకు ఉడా కాలనీ బంగారమ్మ గుడి దగ్గరలో గల ఎన్ ఎస్ ఆర్ ఫంక్షన్ హాల్ లో టోర్నమెంట్ నిర్వహిస్తున్నామని అన్నారు. ప్రథమ ద్వితీయ తృతీయ బహుమతులతో పాటు 0-7,-0-9, 0-11,0-13, 0-15,0-17,0-19 వయస్సు గల గ్రూపులలో ప్రథమ ద్వితీయ స్థానాలు సాధించిన వారికి బహుమతులు ఉంటాయని అన్నారు పూర్తి వివరాల కోసం 9100469919 నెంబర్ (టి సన్నీ మాస్టర్ ) కు సంప్రదించాలని కోరారు. ఈ కార్యక్రమంలో టోర్నమెంట్ కమిటీ సభ్యులు ఈపు విజయ్ కుమార్ , సముద్రాల గురు ప్రసాద్ , ఎస్ వి ఎస్ రామకృష్ణ ,ఆర్ వి తిరుపతిరావు తదితరులు పాల్గొన్నారు. పోటీలలో పాల్గొనే క్రీడాకారులకు ఉచిత భోజన సదుపాయం ఏర్పాటు చేసినట్లు పేర్కొన్నారు.

# అమ్మకు వందనం పేరుతో మొక్కలు నాటే కార్యక్రమం

### -మండల బిజెపి అధ్యక్షులు రాము, అశోక్‌ల, ఆధ్వర్యంలో కార్యక్రమం -ఎంపీపీ స్కూల్లో మొక్కలు నాటే కార్యక్రమం



**గరుగుబిల్లి, జూలై 3, మేజర్‌న్యూస్:** ప్రధానమంత్రి నరేంద్రమోడీ ఇచ్చిన పిలుపు మేరకు మండల భారతీయ జనతా పార్టీ అధ్యక్షులు తుమ్మ గుంట శంకర్రావు (రాము), బిజెపి నాయకులు పెద్దిరెడ్డి అశోక్ కుమార్ తదితరుల ఆధ్వర్యంలో బుధ వారం మండల పరిషత్తు ప్రాథమిక ఉన్నత పాఠశాల ఆవరణలో మొక్కలు నాటే కార్యక్రమంను చేపట్టారు. ఈసందర్భంగా మండల పరిషత్తు ప్రాథమిక ఉన్నత పాఠశాల ఆవరణలో మండల విద్యాశాఖ అధికారి (2) కె కొండలరావు, పాఠశాల ప్రధా నోపాధ్యాయులు మాలతి, ఉపాధ్యాయులు శివకృష్ణ తదితరులు మొక్కలు నాటారు. ఈ సందర్భంగా జరిగిన సమావేశంలో ఎంఈఓ కొండలరావు మాట్లా డుతూ పర్యావరణం పరిరక్షం చేందుకు ప్రతి ఒక్కరు మొక్కలు నాటాలని కోరారు. మండల బిజెపి అధ్యక్షులు తుమ్మగుంట శంకర్రావు మాట్లా డుతూ ప్రధానమంత్రి నరేంద్ర మోడీ ఇచ్చిన పిలుపుమేరకు మండల పరిధిలోని ఆయా గ్రామా ల్లోని పాఠశాలల ఆవరణలో పెద్ద ఎత్తున మొక్కలు నాటే కార్యక్రమం చేపడుతున్నామని పేర్కొన్నారు. ఈకార్యక్రమంలో ఎం ఆర్ సి కార్యాలయం సిబ్బంది బోను రామకృష్ణ ,ఎడ్ల యశోద, వాకాడ శారద, తదితరులు పాల్గొన్నారు.

# రాష్ట్ర మాజీ మంత్రి కిడారి దృష్టికి గిరి రేషన్ డీలర్ల సమస్యలు

### -ముఖ్యమంత్రి బాబు దృష్టికి తీసుకు వెళ్తా
### -రాష్ట్ర మాజీ మంత్రి డీలర్లకు హామీ



**దుంబ్రిగుడ, జూలై 3, మేజర్‌న్యూస్:** తాము ఎదుర్కొంటున్న సమస్యలు ప్రభుత్వం దృష్టికి తీసుకు వెళ్లి పరిష్కరించాలని కోరుతూ రాష్ట్ర గిరిజన రేషన్ డీలర్ల సంక్షేమ సంఘం నాయకులు రాష్ట్ర గిరిజన సంక్షేమ శాఖ మాజీ మంత్రి, అరకు పార్లమెంట్ ఇంఛార్జి కిడారి శ్రావణ్ కుమార్ కు బుధవారం వినతి పత్రం అందజేశారు. తన క్యాంపు కార్యాలయంలో మర్యాద పూర్వకంగా కలిసి పుష్ప గుచ్చాం ఇచ్చి శాలువా కప్పి సన్మానం చేశారు. అనంతరం తాము గత కొన్నేళ్లుగా కేవలం ప్రభుత్వం ఇచ్చే కమిషన్ తోనే జీవనం కొనసాగిస్తున్నామని, వచ్చే కమిషన్ కూడా సరిపోవడం లేదని వివరించారు. అంతేకాకుండా గిరిజన సహకార సంస్థలో చాలా ఉద్యోగాలు ఖాళీగా ఉన్నాయని ఈ ఖాళీలను తమకు కేటాయించి గిరిజన సహకార సంస్థలో విలీనం చేసి గౌరవ వేతనం, ఉద్యోగ భద్రత కల్పించేలా చూడాలని మాజీ మంత్రి శ్రావణ్ కుమార్ ను కోరారు. దీంతో స్పందించిన మాజీ మంత్రి మీ సమస్యలను తప్పకుండా ముఖ్యమంత్రి దృష్టికి తీసుకు వెళ్లి మీకు న్యాయం జరిగేలా చూస్తానని మాజీ మంత్రి హామీ ఇచ్చినట్లు తెలిపారు.

# మెడి కవర్‌లో ప్యాంక్రియాటిక్ క్యాన్సర్‌కి విజయవంతంగా రోబోటిక్ శస్త్రచికిత్స



**విశాఖపట్నం, జూలై 3, మేజర్‌న్యూస్:** విశాఖపట్నంలోని ప్రముఖ మల్టీస్పెషాలిటీ హాస్పిటల్ అయిన మెడికవర్ హాస్పిటల్ వైద్యులు 77 ఏళ్ల వయసు కలిగిన ప్యాంక్రియాటిక్ క్యాన్సర్ రోగిని రక్షించడానికి ప్రత్యేకమైన రోబోటిక్ సహాయంతో శస్త్రచికిత్స విజయవంతంగా చేసినట్టు ఆసుపత్రి వైద్యులు తెలిపారు. బుధవారం ఏర్పాటుచేసిన విలేకరుల సమావేశంలో వారు మాట్లాడుతూ సర్జికల్ గ్యాస్ట్రోఎంటరాలజీ విభాగం డైరెక్టర్ డాక్టర్ బిశ్వబసు దాస్ నేతృత్వంలో ఈ శస్త్రచికిత్స జరిగిందన్నారు. ఈ సందర్భంగా డాక్టర్ దాస్ వివరాలు తెలిపారు. 'విప్పల్ ప్రొసీజర్' అని పిలవబడే ఈ శస్త్రచికిత్స ను యుఎస్ కేంద్రంగా కలిగిన ఇంట్యూటివ్ రూపొందించిన అత్యుత్తమ రోబోటిక్-సహాయక శస్త్రచికిత్స వ్యవస్థలలో ఒకటైన డా విన్సీ సహాయంతో చేశామన్నారు. ఈ అరుదైన ప్రక్రియను ప్రపంచవ్యాప్తంగా కొద్దిమంది సర్జన్లు మాత్రమే చేశారని చెప్పారు. ఆంధ్రప్రదేశ్‌లో సర్జికల్ రోబో సహాయంతో విప్పల్ విధానాన్ని నిర్వహించడం ఇదే మొదటిసారి అన్నారు. కామెర్లు ముదిరి పోవటం తో పాటుగా శరీరమంతా దురదతో బాధపడుతున్న రోగికి చేసిన పరీక్షలలో ప్యాంక్రియాస్ (పెరియాంపుల్లరీ ప్రాంతం) తలలో క్యాన్సర్ ఉన్నట్లు నిర్ధారణ అయిందని, ఇతర కొన్ని ఆసుపత్రులు అతినికి ఓపెన్ విప్పల్ విధానం తో శస్త్ర చికిత్స చేయించుకోవాలని సూచించారన్నారు. మెడికవర్ ఆసుపత్రిలో తదుపరి సంప్రదింపుల తర్వాత, రోగి రోబోటిక్ విప్పల్ శస్త్రచికిత్స చేయించుకోవాలని సిఫార్సు చేసామని, ఈ ప్రక్రియలో ప్యాంక్రియాస్, డ్యూడెనమ్, పిత్త వాహిక, పిత్తాశయం యొక్క కొంత భాగాన్ని తొలగించడం అవసరం అని, క్యాన్సర్ కణజాలాలను తొలగించిన తర్వాత సర్జన్లు ఈ భాగాలన్నింటినీ మళ్లీ కనెక్ట్ చేయాలని, దీనికి ఖచ్చితమైన పునర్నిర్మాణం అవసరం పడుతుందని, దీంతో ఈ శస్త్రచికిత్స అత్యంత శిక్షణ పొందిన సర్జన్ల ద్వారా మాత్రమే చేయబడిందన్నారు. రోబోటిక్-సహాయక శస్త్రచికిత్స చేయించుకున్న రోగి కేవలం నాలుగు రోజులలో డిశ్చార్జ్ చేయబడి, రోజువారీ కార్యకలాపాలను తిరిగి ప్రారంభించారన్నారు. రోబోటిక్-సహాయక శస్త్రచికిత్స వ్యవస్థల వంటి అధునాతన వైద్య సాంకేతికతల పరిచయం ఆసుపత్రిలో జీర్ణశయాంతర శస్త్రచికిత్సా విధానాలను మార్చిందన్నారు. ఇతర సంప్రదాయ పద్ధతుల కంటే రోబోటిక్ సర్జరీని కోరుకునే రోగుల సంఖ్య గణనీయంగా పెరిగిందని, మూడు నెలల క్రితం డా విన్సీ ఆర్ ఏ ఎస్ వ్యవస్థను ఏర్పాటు చేసినప్పటి నుండి ఆసుపత్రి ఇటీవల 100 శస్త్రచికిత్సలను పూర్తి చేసిందన్నారు. తమ ఆసుపత్రిలో పిత్తాశయంలో రాళ్లు అపెండిక్స్ సర్జరీల వంటి సాధారణ కేసుల నుండి హెపాటో-ప్యాంక్రియాటో-బైలరీ సర్జరీల వంటి సంక్లిష్ట ప్రక్రియలు, ఫండోప్లికేషన్, గ్యాస్ట్రోఎంటెరోస్టోమీ మరియు అచలాసియా కార్డియా, కొలొరెక్టల్ సర్జరీ, తీవ్రమైన ఉదర అత్యవసర పరిస్థితులకి సంబంధించిన చికిత్సలతో సహా అనేక రకాల శస్త్రచికిత్సా విధానాలను నిర్వహిస్తామని, ల్యాప్రోస్కోపిక్ పద్ధతిలో లేదా సంప్రదాయ పద్ధతుల ద్వారా చేసిన ఈ ప్రక్రియలన్నీ ఇప్పుడు రోబోటిక్‌గా జరుగుతున్నాయని, మెరుగైన ఫలితాలు వస్తున్నాయని వివరించారు.

# స్టాప్ డయేరియా కార్యక్రమం

### -వైద్యాధికారి డాక్టర్ సంతోష్ కుమార్
### -గొట్టివలసలో స్టాప్ డయేరియా కార్యక్రమం



**గరుగుబిల్లి, జూలై 3, మేజర్‌న్యూస్:** గరుగుబిల్లి ప్రాథమిక ఆరోగ్య కేంద్రం పరిధిలోని అన్ని గ్రామాల్లో జూలై 1నుండి ప్రారంభమైన స్టాప్ డయేరియా కార్యక్రమమును ఆగస్టు 31 వరకు నిర్వహించనున్నామని ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వైద్యాధికారి డాక్టర్ ఎస్ సంతోష్ కుమార్ అన్నారు. మండల పరిధిలోని గొట్టివలస గ్రామంలో ప్రజలకు స్టాప్ డయేరియా కార్యక్రమంపై అవగహన కల్పించారు. అదేవిధంగా డయేరియా, మలేరియా, డెంగ్యూ, చికెన్ గున్యా, వైరల్ ఫీవర్, రాకుండా ముందు జాగ్రత్తలు గుర్చి అవగాహన కల్పించడం జరుగు తుందని వైద్యాధికారి డాక్టర్ సంతోష్ కుమార్ తెలిపారు. ఈకార్య క్రమంలో వైద్య సిబ్బంది రమణమ్మ, చింతాడ ఉదయ కుమారి , బురిడి ఫకీరునాయుడు, 104 సిబ్బంది దుర్గాప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

# నేటి నుంచి (సదరం) సర్టిఫికెట్ స్లాట్ బుకింగ్ చేసుకోండి

### జోగన్నపాలెం మీబిసేవ నాయుడు



**కే. కోటపాడు, జూలై 3, మేజర్‌న్యూస్:** నేడు అనగా గురువారం ఉదయం నుంచి సదరం సర్టిఫికెట్స్ పొందేందుకు రాష్ట్ర ప్రభుత్వం స్లాట్లను విడుదల చేసిందని స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా (ఎస్ బి ఐ )కస్టమర్ సర్వీస్ పాయింట్ (వి. ఎల్. ఈ, )జోగన్నపాలెం మీబిసేవ ప్రొప్రైటర్ మతల కన్నం నాయుడు చెప్పారు. బుధవారం ఈ సందర్భంగా ఎం.కె. నాయుడు మాట్లాడుతూ, దివ్యాంగులు సదరం సర్టిఫికెట్లు పొందేందుకు 2024 సంవత్సరం జూలై, ఆగస్టు, సెప్టెంబర్ నెలలకు సంబంధించిన స్లాట్లను రాష్ట్ర ప్రభుత్వం విడుదల చేసిందన్నారు. అభ్యర్థులు గురువారం నుంచి గ్రామంలోని మీబిసేవ కేంద్రం, అలాగే సచివాల యంలో కూడా దరఖాస్తు చేసుకోవచ్చని, దీని ద్వారా దివ్యాంగు లు సర్టిఫికెట్ పొందేందుకు ఇది మంచి అవకాశం అన్నారు. అర్హులైన వారందరూ వినియోగించుకోవాలని ఎం. కె నాయుడు కోరారు.

# ఐఎఎస్ ఆధ్వర్యంలో వికలాంగులకు ఆర్థిక సాయం



**భీమునిపట్నం, జూలై 3, మేజర్‌న్యూస్:** కరుభుక్త కళ్యాణి ఆధ్వర్యంలో జరిగిన ఐ.ఏ.ఎస్. ఆఫ్ లైన్ మీటింగ్‌లో వికలాంగులకు నిత్యము డబ్బు సంపాదించుకునే అవకాశం కల్పించాలని, ఆలోచన చేసి,కరుభుక్త కళ్యాణి వారికి ఆర్థిక సహాయం చేసి వారికి పి2 అకౌంట్ రిజిస్ట్రేషన్ చేయించి ఐ.ఏ.ఎస్. కంపెనీ తరుపున సహాయం చేసారు. ఈ కార్యక్రమం లో సిబ్బంది పాల్గొన్నారు.

### మొక్కు తీర్చుకున్న గజపతినగరం జనసేన

# వీర మహిళ అధ్యక్షురాలు శరగడం భాను



**చోడవరం, జూలై 3, మేజర్‌న్యూస్:** సార్వత్రిక ఎన్నికలలో టిడిపి, జనసేన, బిజెపి కూటమి అధికారంలోకి వస్తే నూకాంబిక అమ్మవారికి తలనీలాలు సమర్పించి మొక్కు చెల్లించుకుంటానని మండలం లోని గజపతినగరం జనసేన పార్టీ వీర మహిళ అధ్యక్షురాలు శరగడం భాను అనుకున్నారు. అనుకున్న ట్టుగానే బుధవారం నూకాంబిక అమ్మవారిని దర్శించుకుని మొక్కు చెల్లించుకున్నారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ కూటమి విజయం ఆంధ్ర రాష్ట్రానికి శుభపరిణామం అని, ప్రధాని నరేంద్ర మోడీ, ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు, డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ సారథ్యంలో పరిపాలన భవిష్యత్ తరాలకు ఆదర్శంగా నిలుస్తుందని ఆశాభావం వ్యక్తం చేశారు.

# గంజాయిని సమూలంగా నిర్మూలిద్దాం



**మాధవధార, జూలై 3, మేజర్‌న్యూస్:** గంజాయిని సమూలంగా నిర్మూలిద్దాం విశాఖ ఉత్తరను గంజాయి రహిత నియోజకవర్గంగా తీర్చిదిద్దే బాధ్యత మనందరిపై ఉందని నియోజకవర్గం ఎమ్మెల్యే విష్ణు కుమార్ రాజు అన్నారు. జీవీఎంసీ 51వ వార్డు పరిధి మాధవధార ఈస్ట్ పార్క్ లో రూ. 39 76 లక్షలతో చేపట్టిన పలు అభివృద్ధి పనులకు సంబంధించి వార్డు కార్పొరేటర్ రెయ్యి వెంకటరమణతో కలిసి బుధవారం శంకుస్థాపన చేశారు. కుల, మత రాజకీయాల కు అతీతంగా ప్రజల సహకారంతలో నియోజకవర్గాన్ని అభివృద్ధి పథంలో నడిపి స్తామన్నారు. ఈ కార్యక్రమంలో జనసేన, టిడిపి, బిజెపి నాయకులు పాల్గొన్నారు.

### ప్రమాదకరంగా మారిన రెల్లిపేట

# సి.సి.రోడ్డు గొయ్యిను పూడ్చండి మహాప్రభో



**పద్మనాభం, జూలై 3, మేజర్‌న్యూస్:** ఇటీవల కురిసిన బారీ వర్షాలకు దెబ్బతిన్న మండలంలో రెల్లిపేట సి.సి.రోడ్డు గొయ్యిను అర్జెంటుగా పూడ్చాలని గ్రామ యవకులు బుధవారం ఎంపిడీఓ కార్యాలయానికి ఫిర్యాదు చేసారు. తమ గ్రామ ప్రారంభంలో ఉన్న సి.సి.రోడ్డు వర్షానికి కోరివేతకు గురైందని, దీంతో గ్రామ ప్రజలు భయభ్రాంతులు చెందుతున్నారని వారు తెలిపారు. ఈ రోడ్డు కూలడానికి సిద్దంగా ఉందని వారు చెప్పారు. అలాగే ఈ సి.సి.రోడ్డును గ్రామం వరకు నిర్మించాలని వారు కోరారు. ప్రమాదం జరగక ముందే అర్జెంటుగా సి.సి.రోడ్డు గొయ్యిను పూడ్చాలని వారు కోరారు.

## కౌలు రైతులు గుర్తింపు సభలు



**బాడంగి, జులై 3, మేజర్‌న్యూస్:** మండల వ్యవసాయధికారి కే. శిరీష ఆధ్వర్యంలో పంట సాగు దారుల సాగు హక్కు పత్రం కౌలు రైతులు గుర్తింపు సభలు ఈ నెల 3వ తేదీ నుండి 10వ తేదీ వరకు నిర్వహిస్తున్నారు దీనిలో భాగంగా బుధవారం రేజేరు రైతు సేవా కేంద్రంలో కౌలు రైతులుకి, భూ యజమానులుకి అవగాహన కల్పించారు 11నెలలు కాలానికి కేవలం పంట హక్కు కలిగి ఉండేలా భూ హక్కు లేకుండా ఉంటుంది కావున భూ యాజమానులు భయపడాల్సిన పని ఉండదు అని ఆమె సూచించారుఈ సి సి ఆర్ సి వలన కౌలు రైతుకి పంట అమ్మకానికి, పంట నష్ట భీమా పొందటానికి, విత్తనాలు ఎరువులుపొందటానికి, ప్రభుత్వ పధకాలు పొందటానికి ఉపయోగకరంగా ఉంటాయని ఆమె తెలిపారు ఈ కార్యక్రమం లో ఆమె తో పాటు ఆర్ ఐ సోమయ్య, వి ఆర్ ఓ కృష్ణ, వి ఎ ఏ వాడాడ సాయికుమార్ గ్రామ పెద్దలు, రైతులు పాల్గొన్నారు.

## డయేరియా ప్రభలకుండా ముందస్తు జాగ్రత్త చర్యలు



**రావికమతం, జులై 3, మేజర్‌న్యూస్:** స్టాప్ డయేరియా కార్యక్రమంలో భాగంగా తట్టబంద పంచాయతీలో సర్పంచ్ గోకివాడ రమణ ఆధ్వర్యంలో బుధవారం పెద్ద ఎత్తున పారిశుధ్య పనులు చేపట్టారు. రానున్న వర్షాకాలంలో అంటు వ్యాధులు ప్రబలకుండా ముందస్తు జాగ్రత్త చర్యగా పారిశుధ్య పనులు చేపట్టాలని, త్రాగునీటి వనరులు క్లోరినేషన్ చేయించాలన్న ఉన్నతాధికారుల ఆదేశాలు మేరకు పంచాయతీలో ఆరు శివారు గ్రామాలలో డ్రైనేజీలు శుభ్రపరచడం, గ్రామ వీధుల్లో పేరుకుపోయిన పిచ్చి మొక్కలను తొలగించడం, వాడుకనీరు నిల్వ ఉన్న గుంతలు కప్పించడం చేస్తున్నామని సర్పంచ్ రమణ తెలిపారు.

## కన్నంపేటలో స్టాప్ డయేరియా పై అవగాహన ర్యాలీ



**రావికమతం, జులై 3, మేజర్‌న్యూస్:** ఈ వర్షాకాలంలో ప్రబలే అతిసార వ్యాధి పట్ల అప్రమత్తంగా ఉండాలని కొత్తకోట ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వైద్యాధికారిణి లు డాక్టర్ సురేఖ డాక్టర్ రజనీ లు పిలుపునిచ్చారు. మండలంలో కన్నంపేటలో బుధవారం అతిసార ప్రబలకుండా తీసుకునే జాగ్రత్తలు పట్ల ప్రజలకు అవగాహన కల్పించారు. ఇంటి పరిసరాల్లో నీరు నిల్వ లేకుండా జాగ్రత్త పడాలని, చెత్తను ఎప్పటికప్పుడు తొలగించాలని, మురుగు కాలువలు లో పంచాయతీ సిబ్బంది పెనాయిల్, బ్లీచింగ్ జల్లాలని సూచించారు. వేడి చేసి చల్లార్చిన త్రాగునీరు మాత్రమే ఉపయోగించాలని తెలిపారు. అంతకుముందు గ్రామంలో ర్యాలీ నిర్వహించి అతిసార దరి చేరకుండా జాగ్రత్త పడాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఆరోగ్య విస్తరణ అధికారి పాతాళ రామారావు తదితరులు పాల్గొన్నారు.

### శంబర పోలమాంబ అమ్మవారి హుండీల లెక్కింపులో వచ్చిన ఆదాయం రూ 4,21,342/-లు



**మక్కువ, జూలై 3, మేజర్‌న్యూస్:** పార్వతీపురం మన్యం జిల్లా మక్కువ మండలంలోని శంబర గ్రామంలో కొలువైయున్న ఉత్తరాంధ్రుల ఇలవేల్పు, కోరిన కోర్కెలు తీర్చేకల్పవల్లి అయిన శ్రీ శంబర పోలమాంబ అమ్మవారి ఆలయ హుండీలను బుధవారం తే 03/07/2024 న లెక్కించగా రూ 4,21,342/-లు ఆదాయం వచ్చినట్లు ఆలయ కార్యనిర్వాహోనాధికారి వివి సూర్యనారాయణ తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ చదురుగుడి ఆలయం హుండీ లెక్కింపులో రూ 2,28,109/-లు వనంగుడి హుండీ లెక్కింపులో రూ 1,93,233/-లు మొత్తంగా రూ 4,21,342/-లు ఆదాయం వచ్చిందన్నారు. ఈ హుండీ లెక్కింపు కార్యక్రమంనకు బొబ్బిలి తనిఖీదారు ఎన్ రాజకుమారి, శంబర యంపిటీసి తీళ్ల పోలినాయుడు, మాజీ చైర్మన్ పూడి దాలినాయుడు, సర్పంచ్ వై సింహాచలమమ్మ, ఉప సర్పంచ్ అల్లు వెంకటరమణ, పోలీస్ సిబ్బంది, శంబర వి ఆర్ఒ అన్నయ్యలు, గ్రామ పెద్దలు, రివున్నాయులు అఖ్యాన తిరుపతిరావు , ఆఖ్యాన నరసింగరావు, సేవకులు, ఆలయ ఆశాదీలు పాల్గొన్నారు.

### కొట్యాడ తలారి కిర్ల మీదుగా విజయనగరం బస్సు పునరుద్దరణ



**శృంగవరపుకోట, జూలై 3, మేజర్‌న్యూస్:** ఈరోజు శృంగవరపుకోట నియోజకవర్గం గౌరవ శాసనసభ్యురాలు శ్రీమతి కోళ్ల లలితకుమారి గారు, డిపో మేనేజర్ శ్రీ కె. రమేష్ కలిసి శృంగవరపుకోట నుండి కొట్యాడ, తలారి, కిర్ల, అలమండ సంత మీదుగా విజయనగరానికి ఆర్టీసీ బస్సును ప్రారంభించారు. ఉదయం 9.30 గంటలకు కిర్ల గ్రామం లో పూజలు చేసి గౌరవ శాసనసభ్యురాలు జెండా ఊపి బస్సును ప్రారంభిచారు. ఈ కార్యక్రమం లో ఆమె మాట్లాడుతూ సుఖం సురక్షిత ప్రయాణానికి పేరొందిన ఆర్టీసీ బస్సులను ఆదరించి సంస్థ అభివృద్ధి కి దోహద పడవలసినదిగా ఈ ప్రాంత ప్రజలను అభ్యర్థించారు. అంతే కాకుండా బస్సు ను ఏర్పాటు చేసినందుకు ఆర్టీసీ మానేజ్మెంట్ ను అభినందించారు. డిపో మేనేజర్ శ్రీ కె. రమేష్ గారు మాట్లాడుతూ ఈ బస్సు ను వినియోగించు కొని విద్యార్థులు, ప్రజలు, వ్యాపారస్తులు మరియు ఇతర ప్రయాణికులు సౌకర్యవంతమైన ప్రయాణం చేయవలసినదిగా కోరారు. మరల బస్సును పునరుద్దరణ చేసినందుకు స్థానిక ప్రజలు, నాయకులు అందరూ గౌరవ శాసనసభ్యురాలు శ్రీమతి లలితకుమారి గారిని డిపోమేనేజర్ రమేష్ గారిని మిక్కిలి సంతోషం తో అభినందించారు. ఈ బస్సు ప్రతిరోజూ శృంగవరపుకోట నుంచి ఉదయం 05.45 నిముషాలకు, మరియు 13.15 కు బయలు దేరి కొట్యాడ తలారి, జెట్టేటి వలస జామి మీదుగా విజయనగరం వెళ్లి తిరిగి విజయనగరం నుంచి ఉదయం 07.30 కు మరియు 15.15 కు బయలు దేరి అదే రూటు లో శృంగవరపుకోట చేరును. మరియు ఉదయం 09.15 కు, 17.30 కు శృంగవరపుకోట లో బయలు దేరి కొట్యాడ, తలారి, కిర్ల, అలమండ సంత మీదుగా విజయనగరం వెళ్లి తిరిగి విజయనగరం లో 11.20 కు మరియు 19.15 కు బయలు దేరి అదే రూటు లో శృంగవరపుకోట చేరును. కావున ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవలసినగా డిపో మేనేజర్ శ్రీ కె. రమేష్ గారు కోరారు.

## సమస్యలు పరిష్కరించాలని ఎమ్మెల్యే గోవిందరావుకు అంగన్వాడీలు వినతిపత్రం



**కొత్తూరు, జులై 3, మేజర్‌న్యూస్:** అంగన్వాడీ సమ్మెలో భాగంగా ప్రభుత్వంతో కుదుర్చుకొన్న ఒప్పందంలో అంగీకరించిన అంశాలను ప్రభుత్వం ఉత్తర్వులుజారీచేయాలని సీపీయం పార్టీ జిల్లా కమిటీ సభ్యుడుసిర్ల ప్రసాదరావు డిమాండ్ చేశారు.బుధవారం ఆయన ఆధ్వర్యంలో కొత్తూరు ఐసిడియస్ ప్రాజక్ట్అంగన్వాడీ టీచర్స్ మరియు హెల్పర్స్ యూనియన్ ప్రతినిధులు పాతపట్నం ఎమ్మెల్యే మామిడి గోవిందరావు ను కలసి వినతి పత్రం అందజేశారు.అంగన్వాడీల ఐక్య పోరాట ఫలితంగా గత ప్రభుత్వంసమ్మె ఒప్పందం లో అంగీకరించిన అంశాలు మినిట్స్ఆధారంగా ఇచ్చేందుకు కృషిచేయాలనివారు ఎమ్మెల్యే ను కోరారు.సుప్రీం కోర్టు తీర్పు ప్రకారం గ్రాట్యూటీ ఇవ్వాలని వారన్నారు.అంగన్వాడీలకు గౌరవవేతనం కాకుండా కనీస వేతనం ఇవ్వాలన్నారు. మెనూ చార్జీలు పెంచుతూ మినీ అంగన్వాడీ లను మెయిన్ అంగన్వాడీ లు మార్చడానికి చర్యలు తీసుకోవాలని వారు డిమాండ్చేశారు. అంగన్వాడీ కేంద్రాలకు ప్రభుత్వం నేరుగాగ్యాస్ సరఫరా చేయాలని కోరారు.బాలింతలు, గర్భిణులు, పిల్లలకు అనేక సేవలు అందిస్తున్నఅందిస్తున్న అంగన్వాడీ ల సమస్యలను రాష్ట్ర ప్రభుత్వం పరిష్కరించాలని వారు ప్రభుత్వానికి డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో అంగన్వాడీ వర్కర్స్ మరియు హెల్పర్స్ యూనియన్ నేతలు కె లక్ష్మీ, కె వి హేమలత, యం సుదీష్ణ, రోహిణి, జయలక్ష్మి, సాయి కుమారి, రమా, రమణమ్మ, నిర్మలఅరుణ, తదితరులు పాల్గొన్నారు.

# విద్యకే టిడిపి ప్రభుత్వం ప్రధమ ప్రాధాన్యం

### బొబ్బిలి శాసన సభ్యులు బేబీ నాయన మాజీ ఎమ్మెల్యే తెంటు

**బాడంగి, జూలై 3, మేజర్‌న్యూస్:** బాడంగి జడ్పీ పాఠశాలలో మండల విద్యాశాఖ ఆధ్వర్యంలో బుధవారం హెచ్ఎం దత్తి సత్యనన్నారాయణ అధ్యక్షతన జరిగిన స్టూడెంట్ కిట్స్ పంపిణీకి బొబ్బిలి నియోజకవర్గ శాసన సభ్యులు ఆర్.వి.ఎస్ ఎస్.కె రంగారావు (బేబీనాయన) మాజీ ఎమ్మెల్యే తెంటు లక్షుం నాయుడు ముఖ్య అతిధిగా పాల్గొని విద్యార్థులకు స్టూడెంట్ కిట్స్ ని అందజేశారు ఈ సందర్బంగా ఎంఎల్ఏ మాజీ ఎమ్మెల్యేలు మాట్లాడుతూ తెలుగుదేశం ప్రభుత్వం విద్యాభివృద్ధికి అధిక ప్రాధాన్యం ఇస్తుందని ప్రవేటు పాఠశాలలకు ధీటుగా సౌకర్యాలు కల్పిస్తామని విద్యార్థులు వారి తల్లిదండ్రులు తమ పిల్లలను ప్రభుత్వ పాఠశాలలో చేర్పించాలని కోరారు ఈ సందర్బంగా పాఠశాలలో బాలికల కోసం నిర్మించిన వసతిగృహాన్ని తెరిచేలా, పాఠశాలలో టాయిలెట్స్, డైనింగ్ హాల్, మినరల్ వాటర్ ప్లాంట్ నిర్మాణానికి ప్రభుత్వం దృష్టిలో పెట్టి సహకరిస్తానని ఎం ఎల్ ఏ తెలిపారు ఈ కార్యక్రమంలో వారి తో పాటు జడ్పిటిసి సభ్యులు పెద్దింటి రామారావు ఎంపీపీ భోగి గౌరీ, వైస్ ఎంపీపీ, ఎస్ భాస్కరరావు, టిడిపి పార్టీ మండల అధ్యక్షులు తెంటు రవి బాబు,ఎంపిటిసి డి.శ్రీనివాసరావు, సర్పచ్



కె.రమేష్,డిప్యూటీ డిఇఒ మోహన్ రావు, తహసిల్దార్, ఎంపిడిఓ, ఎంఈఓ 1 అండ్2, ఎస్ఐ జయంతి, మండలలో గల ఎంపిటిసిలు, సర్పంచులు, పార్టీ నాయకులు మండలంలోని ఉన్న అన్ని ఉన్నత పాఠశాలల హెచ్ఎంలు విద్యార్థులు, వారి తల్లిదండ్రులు పాల్గొన్నారు.

## నియోజకవర్గం పై పట్టుకోసం ఎమ్మెల్యే గోవిందరావు యత్నం



**కొత్తూరు, జులై 3, మేజర్‌న్యూస్:** పాతపట్నం ఎమ్మెల్యే గా మొట్టమొదటి సారిగా ఎన్నికైన మామిడి గోవిందరావు నియోజకవర్గం పై పట్టు సాధించేందుకుతనదైన శైలి లో ప్రయత్నాలు ప్రారంభించారు. ఎమ్మెల్యేగా ప్రమాణ స్వీకారం చేసిన తర్వాత నియోజకవర్గం లో ఎన్టీఆర్ భరోసా పెన్షన్లు పంపిణీలో తననేంటో చూపించారు.పంపిణీ మొదటి రోజునయల్ యన్ పేట మండలం ఎంబరాం గ్రామం లో పెన్షన్లు పంపిణీ కార్యక్రమం చేస్తుండగా రేషన్ బియ్యం పంపిణీ చేస్తున్న వాహనం పై మాజీ ముఖ్యమంత్రి జగన్మోహనరెడ్డి ఫొటోలు తొలగించక పోవడంతో మండల రెవిన్యూ అధికారులపై తీవ్ర ఆగ్రహంవ్యక్తం చేశారు. ప్రభుత్వ కార్యాలయాలు మరియుతదితర సంస్థల పై జగన్ ఫొటోలు ఎందుకు తొలగించ లేదని అధికారులను నిలదీసి ప్రశ్నించారు.ఈ సంఘటన పై ఎమ్మెల్యే జిల్లా మంత్రి కింజరాపు అచ్చెన్నాయుడు దృష్టికి తీసుకొని వెళ్లారు. నిర్లక్ష్యం గా ఉన్న అధికారులకు చార్జ్ మెమో ఇవ్వాలని జిల్లాఅధికారులను ఆదేశించారు. బుధవారం ఎమ్మెల్యేమామిడి పాతపట్నం మండలం బైదలాపురం పి హెచ్సి ని ఆకస్మికంగా తనిఖీ చేశారు ఈ సమయం డాక్టర్లుసిబ్బంది ఎవరు అందుబాటులో లేకపోవడం ఆగ్రహం వ్యక్తం చేశారు.మందులు, రికార్డులు నిర్వహణ సక్రమంగా లేకపోవడం తీవ్ర అసంతృప్తి వ్యక్తం చేశారు. గిరిజనులకు అందుబాటు లో ఉండే ఈ పి హెచ్ సి, నిర్వహణ అధ్వాహ్నంగా ఉంటే ఎలా అనిఎమ్మెల్యే ప్రశ్నించారు. డాక్టర్లు, సిబ్బంది పై శాఖాపరమైన చర్యలు తీసుకొని పేద ప్రజలకు వైద్యంఅందుబాటు లోనికి వచ్చేలా చర్యలు చేపట్టాలనిజిల్లా వైద్య ఆరోగ్య శాఖధికారిని ఎమ్మెల్యే ఆదేశించారు.గత ప్రభుత్వం హయాం లో ఇటువంటితనికీలు చేపట్టక పోవడంతో ప్రజలకు ప్రభుత్వ సేవలు ఎండ మావిగా మిగిలి పోయాయని విమర్శలు ఉండేవి. అధికార యంత్రాంగం పై పట్టుసాధన కోసం ప్రయత్నం చేస్తున్న ఎమ్మెల్యే మామిడినియోజక వర్గం తెలుగుదేశం పార్టీలో రెండుగా చీలిపోయిన పార్టీ ఒకే త్రాటిపైకి తీసుకొనిరాగలరాఅన్న విమర్శలు బాహాటం గా విన్పిస్తున్నాయి.కొత్తూరు మండలం లో రెండు వర్గాలుగా కొనసాగుతున్న పార్టీని ఒక త్రాటి పైకి తీసుకొని వస్తారా లేదా అన్న అనుమానాలు వ్యక్తమౌతున్నాయి.

## విద్యార్ధుల కిట్స్ పంపిణీ కార్యక్రమంలో పాల్గొన్న ఎమ్మెల్యే కోళ్ల లలిత కుమారి

**లక్కవరపుకోట, జులై 3, మేజర్‌న్యూస్:** మండలం లోని కె జి బి వి పాఠశాలల ఆవరణలో విద్యార్థులకు కిట్స్ పంపిణీ చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో ముఖ్య అతిధిగా ఎస్ కోట్ నియోజకవర్గ ఎమ్మెల్యే కోళ్ల లలిత కుమారి పాల్గొన్నారు ఈ సందర్బంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ " ఐదేళ్ల వైసిపి ప్రభుత్వ పాలనలో విద్యారంగాన్ని పూర్తిగా భ్రష్టుపట్టించారని, ఎన్డీఏ ప్రభుత్వం అధికారంలోకి రాగానే మెగా డీఎస్సీ ప్రకటించారని, గత ప్రభుత్వ నిర్లక్ష్యం కారణంగా చాలామంది విద్యార్థులు పరీక్షలకి దూరమయ్యే పరిస్థితి వచ్చిందని విద్యాశాఖ మంత్రివర్యులు నారా లోకేష్ పెద్ద మనసుతో ఫీజు రియంబర్స్మెంట్ లు, స్కాలర్షిప్లు పెండింగ్లో వున్నవి విడుదల చేయడం జరిగిందన్నారు.విద్యాదులకు మంచి విద్యను అందించడము తో పాటు వారిలో నైపుణ్యాన్ని వెలికి తీసి వారి చదువు వారి భవిష్యతుకు ఉపయోగ పడేలా ప్రభుత్వము ప్రత్యేక ప్రణాళికలతో త్వరలో ముందుకు వస్తుందని ఆమె అన్నారు ఆడపిల్లలు చదువులో ముందుతున్నారని ఇదే విదంగా బాగా చదివి ఉన్నత శిఖరాలు అందుకోవాలని



అన్నారు ఈ కార్యక్రమం లో ఎక్స్ జెడ్పిటిసి కే ఈశ్వరరావు మాజీ ఎంపీటీసీ మల్ల రామకృష్ణ ఎంఈఓ కూర్మా రావు ఎం ఈ ఓ 2 శ్రీనివాసరావు తహసీల్దార్ ప్రసాద్ రావు ఎంపీడీవో రూపేష్ తెలుగు యువత ఎస్ కోట నియోజక వర్గ అధ్యక్షులు రాజేష్ కేజీ బి వి స్ ఓ కిరణ్మయి ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

# అక్రమంగా అమ్ముతున్న పుస్తకాలు పట్టివేత

### - ఆదిత్య స్కూల్లో ఎస్ఎఫ్ఐ ఆందోళన

### - ఎస్ఎఫ్ఐ ఫిర్యాదుతో పుస్తకాలను సీజ్ చేసిన విద్యాశాఖ అధికారులు



**కోటబొమ్మాళి, జులై 3, మేజర్‌న్యూస్:** ప్రభుత్వ నిబంధనలకు విరుద్ధంగా మండలంలో ఆదిత్య ఇంగ్లీష్ మీడియం పాఠశాలలో అమ్ముతున్న పుస్తకాలును మండల విద్యాశాఖ అధికారులు పట్టుకున్నారు. ఆదిత్య పాఠశాలలో అధిక ధరలకు పుస్తకాలను అమ్ముతున్నారన్న సమాచారం అందుకున్న ఎస్ఎఫ్ఐ మంగళవారం ఆందోళన చేపట్టారు. ఈ సందర్భంగా ఎస్ఎఫ్ఐ జిల్లా అధ్యక్షులు డి చందు మాట్లాడుతూ ప్రతిఏటా ప్రభుత్వ నిబంధనలను ఉల్లంఘిస్తూ విద్యార్థులను నిలువు దోపిడీ చేయడానికి ప్రైవేట్ కార్పొరేట్ పాఠశాలలు పుస్తకాల అమ్మకం చేపడుతున్నాయి అన్నారు. విద్యార్థులు తల్లిదండ్రుల నుంచి వచ్చేన ఫిర్యాదు ఆధారంగా ఎస్ఎఫ్ఐ ఆధ్వర్యంలో ఆదిత్య ఇంగ్లీష్ మీడియం పాఠశాలలో పుస్తకాలు అమ్ముతున్న రూముల్ని గుర్తించి, మండల విద్యాశాఖ అధికారులు ఎస్ అప్పలరాజు మరియు ఎల్ వి ప్రతాప్ లకు ఫిర్యాదు చేయగా, ఘటన స్థలానికి వచ్చి ఆదిత్య ఇంగ్లీష్ మీడియం పాఠశాలలో పుస్తకాలు అమ్ముతున్న గదులను సీజ్ చేశారు. ఇప్పటికే ట్యూషన్ ఫీజుల రూపంలో వేలల్లో వసూలు చేస్తున్నా, పుస్తకాలు యూనిఫారల రూపంలో అదనంగా మరో ఇరవై వేల రూపాయలు వసూలు చేస్తున్నాయని తెలిపారు. తక్షణమే జిల్లా వ్యాప్తంగా పుస్తకాలు అమ్ముతున్న కార్పొరేట్, ప్రైవేట్ పాఠశాలలను సీజ్ చేయాలని, వాటి లైసెన్స్ లు రద్దు చేయాలని ఎస్ఎఫ్ఐ డిమాండ్ చేశారు. పాఠశాలల యాజమాన్యాలు విద్యార్థుల ఆర్థిక స్థితిని దృష్టిలో ఉంచుకొని పుస్తకాల అమ్మకాలు జరపాలని, లేనిపక్షంలో ఎస్ఎఫ్ఐ ఆధ్వర్యంలో పాఠశాలలో పుస్తకాలను అమ్ముతున్న రూమ్ లను సీజ్ చేయించి పాఠశాలను లైసెన్స్ రద్దు చేసేలా పోరాడుతామని హెచ్చరించారు. అనంతరం మండల విద్యాశాఖ అధికారి ఎస్ అప్పల రాజుకి శ్రీకాకుళం జిల్లా ఎస్ఎఫ్ఐ బృందం కలిసి, మంగళవారం నాడు సిజ్ చేసిన పుస్తకాలను ఉన్నత అధికారుల వద్దకు తరలించాలని, ఇలా పుస్తకాలు అమ్మిన వారిపై తగు చర్యలు చేపట్టాలని వినతి పత్రం అందజేశారు.

## ప్రభుత్వ పాఠశాలల పరిరక్షణ కొరకు 117 రద్దు చేయాలి

**వంగర, జులై 3, మేజర్‌న్యూస్:** ప్రభుత్వ పాఠశాలల మనుగడకు గొడ్డలిపెట్టు లా ఉన్న 117ను రద్దు చేసే దిశగా ప్రభుత్వం ఆలోచన చేయాలని జిల్లా కార్యదర్శి పక్కి వాసు ప్రభుత్వాన్ని కోరారు. ఈ రోజు వంగర మండల శాఖ జరిపిన సభ్యుత్వ నమోదు కార్యక్రమంలో భాగంగా మండలం లో వివిధ పాఠశాల ల ను సందర్శించడం జరిగింది. ఈ కార్యక్రమంలో ఆ యన మాట్లాడుతూ జాతీయ నూతన విద్యా విధానం లో భాగంగా గత ప్రభుత్వం అమలు చేసిన :117వలన ప్రభుత్వ పాఠశాలలో విద్యార్థులు నమోదు శాతం తగ్గిపోయిందని, ఇదే కొనసాగితే కొన్ని సంవత్సరాలలో ప్రభుత్వ పాఠశాలలు కనుమరుగై పేద మధ్య తరగతి కుటుంబాలకు ప్రభుత్వ విద్య దూరం అయ్యే అవకాశం ఉందని. ఇదే విషయాన్ని ప్రస్తుత విద్యాశాఖా మంత్రివర్యులు నారా లోకేష్ :117 రద్దు కోసం ఇచ్చిన హామీని అమలు చేసి ప్రభుత్వ పాఠశాలను కాపాడిక పేద మధ్య తరగతి కుటుంబాలకు విద్య అందుబాటులో ఉంచాలని వారు కోరారు. ఇందులో భాగంగా ఈ రోజు వారు అరసాడ మరియు వంగర పాఠశాల సముదాయం లో గల వివిధ పాఠశాలను సందర్శించి ఉపాధ్యాయ సమస్య పై మాట్లాడటం జరిగింది. ఈ కార్యక్రమం లో వంగర శాఖ అధ్యక్షులు యం ప్రసాద్, ప్రధాన



కార్యదర్శి పెంకి గౌరిశంకర్ రావు, కో శాధికారి బి శ్రీనివాసరావు,సీనియర్ నాయకులు వి శ్రీనివాసు నాయుడు, టి శ్రీనివాసరావు,బి సింహాచలం,ఆర్ శ్రీనివాసరావు,వి తిరుపతిం శ్రీనివాసరావు, వై జయరాం, పి జ్యోతి,పి మురళి, యస్ అప్పలనాయుడు, వై మురళి చూడామనిధర్, కె తిరుపతి. అదేవిధంగా వివిధ పాఠశాల ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

### కవుల కార్డులతో కవుల రైతులకు మేలు తహసీల్దార్ ప్రసాద్ రావు



**లక్కవరపుకోట, జులై 3, మేజర్‌న్యూస్:** రాష్ట్ర ప్రభుత్వము అందిస్తున్న కవుల ( సి సి ఆర్ సి ) కార్డుల ద్వారా కవుల రైతులకు ఎంతో మేలు అని తహసీల్దార్ ప్రసాద్ రావు అన్నారు బుధవారం మండలంలోని పలు గ్రామాలలో వ్యావసాయ శాఖ రెవిన్యూ శాఖ సంయుక్తన్గా నిర్వహిస్తున్న కౌలు రైతుల అవగాహన సదస్సు లో ముఖ్య అతిధిగా తహసీల్దార్ పాల్గొని మాట్లాడారు ప్రభుత్వ ఆదేశాను సారం కౌలురైతులకు మేలు జరిగేలా ఈ నెల 3 నుంచి 10 వ తేదీ వరకు గ్రామాలలో నిర్వహించే సదస్సులో కౌలు రైతులు పాల్గొని ఈ సి సి ఆర్ సి పొందాలన్నారు ఈ కార్డు పొందిన వారికీ రైతు భరోసా సబ్సిడీ విత్తనాలు పంటల భీమా బ్యాంకు రుణము వంటి ప్రభుత్వ పధకాలు పొందగలరని ఆయన అన్నారు ఈ కౌలు కార్డు కేవలం 11 నెలలు మాత్రమే అమలు లో ఉంటుంది అని ఈ కారణముగా భూమి అసలు యజమానికి ఎటువంటి ఇబ్బంది ఉండదు అన్నారు గత ఖరీఫ్ (23-24 ) సీసన్ లో ఎల్ కోట మండలం లో 585 కవుల కార్డ్స్ ఇచ్చామని ఈ ఏడాది 710 కార్డులు లక్ష్యంగా పెట్టుకున్నామని అర్హత వున్న వారు గ్రామ వి ఆర్ ఓ లను సంప్రదించాలని అయన తెలిపారు ఈ కార్యక్రమం బుధవారం y కొట్యాడ ఖాసాపేట తలారి గ్రామాలలో జరిగగా ఈ కార్యక్రమము లో వ్యవసాయ శాఖ ఏ ఓ స్వాతి కుమారి ఆయా గ్రామాల సర్పంచ్ లు వి ఆర్ ఓ లు నాయకులూ పాల్గొన్నారు.

## కౌలు రైతుల గుర్తింపు ప్రక్రియ ప్రారంభం

**రేగిడి, జులై 3, మేజర్‌న్యూస్:** మండలం చాటాయవలస, లక్ష్మీ పురం,దేవుదల గ్రామాల్లో బుధవారం కౌలు రైతుల గుర్తింపు ప్రక్రియ ప్రారంభించినట్లు వ్యవసాయాధికారి గిరడ మురళీ కృష్ణ తెలిపారు మండలం లో ఉన్న అన్ని రైతు సేవ కేంద్రాల్లో పదో తేదీ వరకు కౌలు రైతులను గుర్తించడం జరుగుతుందన్నారు.ఈ మేరకు గుర్తించిన కౌలు రైతులకు 11నెలల గల కౌలు దారు కార్డులు అందించడం జరుగుతుందన్నారు.ఒక్క సెంటు పొలం లేని కౌలుకు ఒక ఎకరా పొలం చేసుకున్న ఎస్సీ, ఎస్టీ బీసీ రైతులందరూ అర్హులన్నారు.ప్రతి గ్రామంలో గ్రామ సభలు నిర్వహించి కౌలు రైతులను గుర్తించడం జరుగుతుందన్నారు.ఈ కార్యక్రమంలో వ్యవసాయ శాఖ సిబ్బంది, విఆర్ఓ లు, రైతులు పాల్గొన్నారుు.

# తోటపల్లిపై కోటి ఆశలు



**పూసపాటిరేగ, జులై 3, మేజర్‌న్యూస్:** తెదేపా, జనసేన కూటమి ప్రభుత్వం అధికారంలోకి రావడంతో అపరిష్కృతంగా మిగిలిపోయిన తోటపల్లి కాలుపై విజయనగరం జిల్లాకు చెందిన రైతులు కోటి ఆశలతో ఎదురుచూస్తున్నారు. గత చంద్రబాబు నాయుడు ప్రభుత్వం లో తోటపల్లి బ్యారేజ్ నిర్మించారు. ఈ బ్యారేజీ ద్వారా గరుగుపల్లి మండలం పాలకొండ మీదగా చీపురుపల్లి, గరివిడి, గుర్ల, నెల్లిమర్ల నియోజకవర్గం లోని మల్యాడ, కరిమెళ్ళ, కామవరం మీదగా గుండపరెడ్డి పాలెం, కందివలస, గోవిందపురం, పతివాడ పంచాయతీలోని బర్రిపేట సముద్రంలో పాలు ద్వారా వచ్చే సాగునీరును కలిపేందుకు తవ్వకాలు చేపట్టారు. ప్రధాన కాలువలకు పిల్ల కాలువలను కూడా నిర్మించి చెరువుల్లో స్టోరేజ్ అయ్యేవిధంగా అప్పట్లో అధికారులు చర్యలు చేపట్టారు. దీనితో వేలాది ఎకరాలకు ట్రైన్ రన్ కింద కూడా సాగునీరున అందించారు. తర్వాత కాలంలో వైసిపి ప్రభుత్వం అధికారంలోకి రావడంతో తోటపల్లి కాలువ సాగునీరు అందకపోవడంతో పాటు ప్రధాన కాలువ కూడా పూడికపోయాయి. దీనితో వేలాది ఎకరాలకు సాగునీరు అందరూ ద్రాక్షలా మారిపోయింది. ఈ ప్రధాన కాలువ ద్వారా సాగునీరు వస్తే ఏడాదికి మూడు పంటలు పండుతాయి అన్న రైతుల ఆశలు మారిపోయాయి. వైకాపా ప్రభుత్వంలోనే ప్రధాన కాలువల మరమ్మత్తుల కోసం ప్రత్యేక నిధులను ఏర్పాటు చేస్తామంటూ అప్పటి మంత్రులు గుండపరెడ్డి పాలెం సమీపంలో ప్రత్యేక సలాపాలకాలను కూడా ఏర్పాటు చేశారు. కానీ ప్రధాన కాలువ పనులు మరమ్మత్తుకు నోచుకోకపోవడంతో సాగునీరు ప్రశ్నార్థకంగానే మారిపోయింది. దీనితో రైతులు కాసులు దయనీయంగా మారాయి. తాజాగా తెదేపా, జనసేన కూటమి ప్రభుత్వం అధికారంలోకి రావడంతో ఎన్నికల సమయంలో కూడా జనసేన కూటమి తరుపున పోటీ చేసిన నెల్లిమర్ల నియోజకవర్గ ఎమ్మెల్యే అయినా లోకం మాధవి తోటపల్లి కాలువ నీరు వచ్చేలా చర్యలు తీసుకుంటానని కూడా హామీ ఇచ్చారు. తాజాగా గెలిచిన ఎమ్మెల్యే లోకం మాధవ్ కూడా రైతులతో ప్రత్యేక సమావేశమై వర్షాధార భూములైన తోటపల్లి కాలువను ఆనుకుని ఉన్న భూములను తోటపల్లి ను కుడికాలువ నుంచి సాగునీరు అందించే విధంగా రాష్ట్ర మంత్రులతో పాటు జిల్లా మంత్రులతో కూడా మాట్లాడి తగు చర్యలు తీసుకుంటానంటూ హామీ ఇవ్వడంతో రైతులు హర్షం వ్యక్తం చేస్తున్నారు.

### ఏపీ టి ఎఫ్ 20 విద్య వైజ్ఞానిక మహ సభల పోస్టర్ విడుదల చేసిన నాయకులు



**లక్కవరపుకోట,జులై 3, మేజర్‌న్యూస్:** మండలం లోని జడ్పీ హై స్కూల్ ఆవరణలో ఉపాధ్యాయ పెడరెషన్ (ఏపీ టి ఎఫ్ )అద్వర్యం లో అక్టోబర్ నెలలో విజయనగరం కేంద్రంగా నిర్వహిస్తున్న 20 వ విద్య వైజ్ఞానిక మహాసభలకు సంబందించిన గోడ పత్రికను ఏపీ టి ఎఫ్ జిల్లా నాయకులూ గుమ్మడి శ్రీనివాసరావు అద్వర్యం లో ఆవిస్కరించారు ఈ సందర్బంగా నాయకులూ మాట్లాడుతూ ఉపాధ్యాయుల సమస్యల పరిస్కారం కోసం ఏపీ టి ఎఫ్ ఏర్పడి ఇప్పటికి 80 వసంతాలు పూర్తి కావస్తున్నాయని స్వాతంత్ర్యానికి ముందే ఈ సంగం ఏర్పడటం వలన స్వతంత్ర పోరాటంలో కూడా ఉపాధ్యాయ నాయకులు పాల్గొన్నారని రాష్ట్రములోని ప్రభుత్వ ఉపాధ్యాయుల సమస్యల కోసం పోరాటం చేయడంలో ఏపీ టి ఎఫ్ ముందు ఉంటుందని అక్టోబర్ లో జరిగే ఈ మహాసభలను ఉపాధ్యాయులు విజయవంతం చేయాలనీ కోరారు ఈ కార్యక్రమం లో జిల్లా నాయకులు గుమ్మడి శ్రీనివాసరావు, పెంటా.రమేష్ నాయుడు, మండల నాయకులు పసగాడ. గంగాధర్ , గునూరు వెంకటరావు, పీ పీ్ న నాయుడు , పీ సతీష్ , మమ్మని రమణ, గొగాడ కొండలరావు పాల్గొన్నారు.

## విస్తరణ అధికారిగా బివిర్‌కు అదనపు బాధ్యతలు



**కొత్తూరు, జులై 3, మేజర్‌న్యూస్ :** విస్తరణ అధికారి ( పి ఆర్ంఆర్ డి)గా మండల పరిషత్ పాలనాధి కారి పనిచేస్తున్న బి వి ఆర్ ప్రసాదరావుకు పూర్తి అదనపు బాధ్యతలను అప్పగిస్తూ జిల్లా పంచాయితీ అధికారి ఉత్తర్వులు జారీ చేశారు. ఇంతవరకు (పి ఆంంఆర్ డి ) గా పనిచేసిన కోరికాన కృష్ణారావు పదవీ విరమణ చేయడం తో ప్రసాదరావుకు ఈయన స్థానంలో నియమించారు.